శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త

## శాకాంబరి అలంకారంలో దర్శనమిచ్చిన కన్యకాపమేశ్వరి



**నెల్లూరు,జులై14 ప్రభాతవార్త-విద్య** ఆశాడమాసం ఆఖరి శుక్రవారం సందర్భంగా నగరంలోని స్థానిక స్టోన్‌హౌస్‌పేటలోని వెలసి ఉన్న శ్రీకన్యకా పరమేశ్వరి అమ్మవారు శాఖాంబరి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. వివిధ నగరాలనుండి తీసుకువచ్చిన 5000 కేజీల కూరగాయలు, 700కేజీల పండ్లు, పూలతో అమ్మవారిని, ఆలయాన్ని ప్రత్యేకంగా అలంకరించారు. విశేషమైన రోజులో అతి విశేషమైన దర్శన భాగ్యాన్ని కల్పించటంతో భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. శుక్రవారం రాత్రి లోపు 12వేలమంది భక్తులు అమ్మవారిని దర్శించి తీర్థప్రసాదాలు స్వీకరించటం జరిగింది. ఈసందర్భంగా ఆలయ నిర్వాహకులు ముకా ౖల ద్వారకానాద్ మాట్లాడుతు ఆశాడమాసం ఆఖరి శుక్రవారం సందర్భంగా దాతల సహకారంతో నేడు అమ్మవారిని ఈ విశేష అలంకారం గావించటం జరిగిందన్నారు. భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొని అమ్మవారి కృపకి పాత్రులు కావటం సంతోషంగా ఉందన్నారు. రానున్న రోజుల్లో ఆలయంలో మరిన్ని సౌకర్యాలు ఏర్పాటుచేసేందుకు కృషిచేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఉభయకర్తలు పాదర్తి బాలాజీ, పైడా హేమంత్‌కుమార్, తన్నీరు కిషోర్‌కుమార్, పబ్బిశెట్టి నందకిషోర్, పసుమర్తి కుమార్ అండ్ బ్రదర్స్, ఆలయ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

## కోటికుంకుమార్చనకు రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డి దంపతులకు ఆహ్వానం



**బుచ్చి జులై 14 ప్రభాతవార్త** పవిత్రపుణ్యక్షేత్రమైన జొన్నవాడలోని శ్రీమల్లికార్జునస్వామి కామాక్షితాయి సన్నిధిలో ఈనెల 19 నుండి 29 వరకు జరిగే శ్రీకోటి కుంకుమార్చన మహాయజ్ఞం కార్యక్రమం సందర్భంగా రాజ్యసభసభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ప్రశాంతిరెడ్డి దంపతులను శుక్రవారం ఆలయ చైర్మన్ పుట్టా లక్ష్మీ సుబ్రమణ్యంనాయుడు ,దేవస్థాన అర్చకులు కలిసి శ్రీవార్ల శేష వస్త్రములు అందజేసి ప్రసాదాలు అందించారు. కోటికుంకుమార ్చనకు రావలసిందిగా ఆహ్వాన పత్రిక ఇచ్చి ఆహ్వానించారు.

## నెమలి వాహనంపై సుబ్రమణ్యేశ్వరస్వామి



**బుచ్చి జులై 14 ప్రభాతవార్త** పవిత్రపుణ్యక్షేత్రమైన జొన్నవాడలోని శ్రీమల్లికార్జునస్వామి కామాక్షితాయి సన్నిధిలో గురువారం ఆషాడమాసం కృతికా నక్షత్రం సందర్భంగా రాత్రి స్వామి వారు వల్లి దేవసేన సమేతుడై నెమలి వాహనం పైన భక్తులకు దర్శనమిచ్చారు. ఈకార్యక్రమంలో ఆలయ చైర్మన్ పుట్టా లక్ష్మీ సుబ్రమణ్యంనాయుడు దంపతులు పాల్గొన్నారు. ఈకార్యక్రమానికి ఉభయకర్తలుగా నెల్లూరుకి చెందిన దేగపూడి మల్లికార్జున, దంపతులు, రాజవోలు కి చెందిన సిహెచ్ వెంకటరెడ్డి దంపతులు ఉభయకర్ ్తలుగా వ్యహారించారు. భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## కంట్రోల్ సెంటర్‌ను పరిశీలించిన కమీషనర్



**నెల్లూరు కార్పొరేషన్, జులై 14,ప్రభాతవార్త** నెల్లూరు నగర పాలక సంస్థ కార్యాలయం ప్రాంగణంలో నిర్మాణం పూర్తి చేసుకుని ప్రారంభానికి సిద్ధంగా ఉన్న కమాండ్ కంట్రోల్ సెంటర్‌ను కమీషనర్ వికాస్ మర్మత్ అధికారులతో కలిసి శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ నూతన కమాండ్ కంట్రోల్ సెంటర్ ఏర్పాటుతో నగర వ్యాప్తంగా మెరుగైన పారిశుధ్య సేవలు అందించడం సాధ్యమవుతుందని, పారిశుధ్య నిర్వహణ పనులను నిరంతరం కమాండ్ కంట్రోల్ సెంటర్ నుంచే పర్యవేక్షించే సాంకేతికతను సెంటర్‌లో ఏర్పాటు చేశామని తెలిపారు. అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో నిర్మించిన కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో నగర వ్యాప్తంగా జరుగుతున్న అభివృద్ధి పనుల పర్యవేక్షణతో పాటునగర పాలక సంస్థ అన్ని విభాగాల సమీక్ష సమావేశాలు, మున్సిపల్ శాఖ ఉన్నతాధికారులతో వీడియో కాన్ఫరెన్స్‌లు, ప్రకృతి విపత్తు నిర్వహణ కేంద్రం సేవలు, స్పందన పరిష్కార వేదిక, నగర పాలక సంస్థ సమగ్ర సమాచార విభాగం వంటి వివిధ విధులను నిర్వహించనున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ విభాగం అధికారులు సంజయ్, సురేష్, సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థుల్ని మానసిక వత్తిడులకు గురిచేయొద్దు



**కావలి, జులై 14 ప్రభాతవార్త** విద్యార్థుల్ని మానసిక వత్తిడులకు గురి చేయకుండా మంచి విద్యాబోధన అందించాలని విద్యాశాఖ ఆర్‌ఐవో డాక్టర్ ఎ.శ్రీనివాసులు తెలిపారు. శుక్రవారం జవహర్ భారతి జూనియర్ కళాశాలతో పాటు మరికొన్ని కళాశాలలను తనిఖీ చేశారు. కావలి జవహర్ భారతిలో కావలి పరిధిలో వున్న 14 కళాశాలల ప్రిన్సిపాల్స్‌తో ఆయన సమావేశం నిర్వహించారు. కళాశాలలో వసతులు కల్పించాలన్నారు. మానసిక వత్తిడులకు విద్యార్థులు గురికాకుండా చూడాలన్నారు. అనంతరం జవహర్ భారతి విద్యార్థిని, విద్యార్థులతో మాట్లాడారు. వారి గ్రూపులలో అవగాహన కల్పించారు. ఆయన వెంట సూపరింటెండెంట్ రాజారెడ్డి పాల్గొన్నారు.

## సబ్సిడీ టమోటా విక్రయ కేంద్రం ప్రారంభం

**ఆత్మకూరు,జులై14ప్రభాతవార్త:** ఇటీవల కాలంలో ధరలు విపరీతంగా పెరిగి పేద ప్రజలకు భారంగా మారిన టమోటాలను తక్కువ ధరకు అందించేందుకు ఆత్మకూరు నియోజకవర్గ శాసనసభ్యులు మేకపాటి విక్రమ్‌రెడ్డి ప్రత్యేక చొరవతీసుకున్నారు. రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి సహకారంతో వ్యవసాయ మార్కెటింగ్ శాఖ ఆధ్వర్యంలో ఆత్మకూరు నియోజకవర్గ కేంద్రంలో సబ్సిడీ పై ప్రజలకు టమోటాలు అందించేందుకు చర్యలు తీసుకున్నారు. శుక్రవారం ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోని ఆత్మకూరు మార్కెట్‌కమిటీ గోడౌన్‌లో సబ్సిడీపై టమోటా విక్రయాలను ప్రారంభించారు. కిలో 50రూపాయలకు అందజేశారు. ఈసందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రస్తుతం టమోటా 140రూపాయలు పలుకుతున్న దృష్ట్యా ప్రజలంతా ఎంతో ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈవిషయమై ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి దృష్టికి తీసుకురావడంతో ఆయన వెంటనే రాష్ట్ర వ్యవసాయశాఖామంత్రి గోవర్ధన్‌రెడ్డి, సంబంధిత శాఖ అధికారులతో మాట్లాడి నియోజకవర్గ ప్రజల సౌకర్యార్థంకిలో 50రూపాయలకు అందించేలా చర్యలు తీసుకున్నారన్నారు. ఈకార క్రమంలో వైసిపి పట్టణ అధ్యక్షుడు అల్లారెడ్డి ఆనంద్‌రెడ్డి, సిండికేట్‌ఫార్మర్ సొసైటీ అధ్యక్షుడు నాగులపాటి ప్రతాప్‌రెడ్డి, వైసిపి నాయకులు నోటి వినయ్‌కుమార్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మంత్రిని అభినందించిన ఏపీఎల్‌డీఏ చైర్మన్



**కోవూరు జూలై 14 ప్రభాతవార్త :** నెల్లూరు ల్లా పర్యటనకు వచ్చిన పశు సంవర్థక, మత్స్యశాఖ మంత్రి సీదిరి అప్పలరాజును శుక్రవారం ఆంధ్రప్రదేశ్ పశుగణాభివృద్ధి సంస్థ చైర్మన్ గొల్లపల్లి విజయ్‌కుమార్ ప్రత్యేకంగా కలిసి శాలువా, బొకేతో సత్కరించి సన్మానం చేశారు. ఆయన వెంట పశు సంవర్థక శాఖ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ మహేశ్వరుడు, జిల్లా పశుగణాభివృద్ధి సంఘం ఎగ్జిక్యూటివ్ అధికారి డాక్టర్ సోమయ్య, మాజీ చైర్మన్ కృష్ణారెడ్డి, తదితరులు ఉన్నారు.

# రొట్టెల పండుగను విజయవంతం చేయాలి



**నెల్లూరు కార్పొరేషన్, జూలై 14, ప్రభాతవార్త** దేశం నలుమూలల నుంచి బారాషహీద్ దర్గాకు విచ్చేసే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అధికారులందరూ సమన్వయంతో పనిచేసి రానున్న రొట్టెల పండుగను విజయవంతం చేయాలని నెల్లూరు పార్లమెంటు సభ్యులు ఆదాల ప్రభాకర్‌రెడ్డి పిలుపునిచ్చారు.

ఈనెల 29నుంచి జరగనున్న రొట్టెల పండుగ ఏర్పాట్లపై శుక్రవారం సాయంత్రం కలెక్టరేట్‌లోని ఎస్‌ఆర్ శంకరన్ విసి హాల్‌లో కలెక్టర్ ఎం.హరినారాయణన్, ఎస్పీ తిరుమలేశ్వరరెడ్డి, మున్సిపల్ కమీషనర్ వికాస్ మర్మత్‌తో కలిసి ఎంపీ ఆదాల ప్రభాకర్‌రెడ్డి అధికారులతో సమన్వయకమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ నెల్లూరు రైల్వే స్టేషన్ నుంచి దర్గా వరకు ఆర్టీసీ బస్సులు నడపాలని, వీఐపీ పాసులను ముందుగానే ఎక్కువగా ముద్రించి ఉంచుకోవాలని, వర్షం వస్తే ఇబ్బంది కలగకుండా దర్గా సమీపంలోని కళ్యాణ మండపాలను ముందుగా సిద్ధం చేసుకోవాలని, అల్లరిమూకల నుంచి భక్తులకు ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులకు సూచించారు. జిల్లా కలెక్టర్ ఎం.హరినారాయణన్ మాట్లాడుతూ అధికారులందరూ వారికి కేటాయించిన విధులను సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. ఏఏ శాఖలు ఏఏ పనులు చేపడుతున్నారో వివరంగా అడిగి తెలుసుకున్నారు. గత అనుభవాలను దృష్టిలో పెట్టుకుని ముందుగానే అన్ని ఏర్పాట్లు పక్కాగా చేపట్టాలన్నారు.

పోలీసు యంత్రాంగం, మున్సిపల్ కార్పొరేషన్ సమన్వయం చాలా ముఖ్యమని, ఈ రెండు శాఖలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. పార్కింగ్, దారి మళ్లింపు, ప్రత్యామ్నాయ మార్గాలు మొదలైన ట్రాఫిక్ ఆంక్షలు ప్రజలకు స్పష్టం తెలియజేస్తూ పత్రికల్లో ప్రకటనలు ముందుగానే జారీ చేయాలన్నారు. ఎస్పీ తిరుమలేశ్వరరెడ్డి మాట్లాడుతూ భక్తుల దర్శనానికి ఇబ్బందులు లేకుండా వీఐపీలకు ప్రత్యేక ప్రవేశ మార్గాలను ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. శాంతి భద్రతలకు ఇబ్బందులు లేకుండా గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేస్తూ నగరంలో ట్రాఫిక్ సమస్య లేకుండా చర్యలు చేపడుతున్నట్లు చెప్పారు. స్వర్ణాల ఘాట్ వద్ద, క్యూలైన్ల వద్ద భారికేడ్లు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. ప్రజలకు స్పష్టంగా అర్థం అయ్యేలా దర్గా ప్రాంగణంలో హోర్డింగ్‌లు, మ్యాపులు పెడుతున్నట్లు చెప్పారు. చెరువు వద్ద ఈతగాళ్లు, బోట్లను సిద్ధం చేసినట్లు చెప్పారు. రాత్రింబవళ్లు సీసీ కెమెరాలు పనిచేసేలా, నిరంతరం విద్యుత్ ఉండేలా ముందస్తుగా అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. మున్సిపల్ కమీషనర్ వికాస్, డీఆర్వో వెంకట నారాయణమ్మ, అడిషనల్ ఎస్పీ హిమవతి, ఆర్డీఓ మలోల, జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి నిర్మలా దేవి, జిల్లా అధికారులు, పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## పోలీసు సిబ్బంది సమస్యల పరిష్కారానికి కృషి - పోలీసు వెల్ఫేర్‌డేలో జిల్లా ఎస్పీ



**నెల్లూరు క్రైమ్, జూలై 14,ప్రభాతవార్త** నగరంలోని జిల్లా పోలీసు కార్యాలయంలో పోలీసు సిబ్బంది సమస్యలపై ప్రతి శుక్రవారం నిర్వహించే 'పోలీసు వెల్ఫేర్‌డే' ను జిల్లా ఎస్పీ డాక్టర్ తిరుమలేశ్వరరెడ్డి నిర్వహించారు. పోలీసు సిబ్బంది సంక్షేమానికి పెద్దపీట, అంకితభావంతో విధులు నిర్వహిస్తూ పోలీసు శాఖకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. అనధికారికంగా గైర్హాజరు, నిర్లక్ష్యంతో విధులు నిర్వహిస్తూ క్రమశిక్షణను ఉల్లంఘిస్తే సహించేది లేదని హెచ్చరికలు జారీ చేశారు. వృత్తిపరమైన, ఆరోగ్యపరమైన, మహిళా కానిస్టేబుళ్ల సమస్యల అర్జీలపై సత్వరమే పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. వీఆర్ డిజార్సన్, సర్వీసుకు సంబందించి, అనారోగ్యం, బదిలీలు, ప్రమోషన్స్, క్రమశిక్షణ చర్యలకు సంబంధించిన అర్జీలను సిబ్బంది నుండి స్వయంగా స్వీకరించి, నిశితంగా పరిశీలించి వారితో ముఖాముఖిగా మాట్లాడి యోగక్షేమాలు తెలుసుకుని సాధ్యమైనంత వరకు సహాయం చేస్తానని తెలిపారు. పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు





**ఆత్మకూరు,జులై14ప్రభాతవార్త:** విధినిర్వహణలో నిర్లక్ష్యం వహించే ఉద్యోగులపై శాఖాపరమైన చర్యలకు సిఫార్సు చేస్తామని రాష్ట్ర ఫుడ్ కమీషన్ చైర్మెన్‌చిత్తా విజయప్రతాప్‌రెడ్డి హెచ్చరించారు. ఆత్మకూరు పట్టణంలోని ఎంజీఆర్ మున్సిపల్ సమావేశ మందిరంలో శుక్రవారం ఆయన వివిధ శాఖలకు చెందిన ఉద్యోగులతో అవగాహనా సమావేశాన్ని నిర్వహించారు. నియోజకవర్గ పరిధిలోని తహసిల్దార్‌లు, ఎంఇఒలు, సాంఘిక సంక్షేమశాఖఅధికారులు, ఐసిడిఎస్, అంగన్‌వాడీ , ఎండిఎంలు, డీలర్లతో ఈ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పరంగా నిర్దేశించిన లక్ష్యాల మేరకు పనిచేయాలని వీటికి సంబంధించిన వివరాలతో కూడిన స్లైడ్స్‌ను ప్రదర్శించి ఉద్యోగులకు సంపూర్ణ అవగాహన కల్పించారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో గర్భిణీలకు మెనూ ప్రకారం పౌష్టికాహారం అందించాలన్నారు. వసతిగృహాల్లో విద్యార్థులకు నాణ్యమైన కల్తీలేని ఆహారాన్ని అందించి విద్యార్థుల ఆరోగ్యాన్ని పరిరక్షించాలన్నారు. వసతిగృహాల్లో కాలం తీరిన వస్తువులను వినియోగించరాదన్నారు. అలా వినియోగించిన సిబ్బందిపై కఠిన చర్యలుంటాయన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన మెనూను ప్రతి ఒక్కరూ తుచ తప్పక అమలు చేయాలన్నారు . అనంతరం ఆయన ఆత్మకూరు పట్టణంలోని గురుకుల విద్యాలయాన్ని , మర్రిపాడు మండలంలోని నందవరం మోడల్‌స్కూల్ వసతిగృహాన్ని తనిఖీ చేశారు. ఈసందర్భంగా అక్కడ ఉన్న సమస్యలను, బోధనా పద్ధతులను విద్యార్థులనడిగి తెలుసుకున్నారు. నందవరం మోడల్‌స్కూల్ వసతిగృహంలో 8నెలలుగా హాస్టల్ వార్డెన్ లేరని, పిఎంసి కమిటీ చైర్మెన్ చిట్టెం రాధ చైర్మెన్ దృష్టికి తెచ్చారు. ఇందుకు స్పందించిన ఆయన డిఇఒ గంగాభవానితో ఫోన్‌లో మాట్లాడి వీలైనంత త్వరలో డిఒను నియమించి విద్యార్థులకు ఇబ్బంది లేకుండా చూడమన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా సాంఘికసంక్షేమ వెల్ఫేర్ అధికారి వెంకటేశ్వర్లు, జిల్లా ఫుడ్ స్టేఫీ అధికారులు , జిసిడిఒ మమత, మర్రిపాడు ఎంఇఒ ధనలక్ష్మి, నందవరం మోడల్ స్కూల్ ఇన్‌చార్జ్ ప్రిన్స్‌పాల్ శ్రీనివాసులురెడ్డి, పిఎంసికమిటీ సభ్యులు , విద్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

### ఫుడ్‌కమిషన్ చైర్మన్ విస్తృత తనిఖీలు

**వింజమూరు,జులై14ప్రభాతవార్త:** వింజమూరులో శుక్రవారం ఫుడ్‌కమీషన్ చైర్మెన్ చిత్తా విజయప్రతాప్‌రెడ్డి విస్తృత తనిఖీలతో సిబ్బందిని హడలెత్తించారు. ఉదయం నుండే వింజమూరు మండలంలో తనిఖీలున్న విషయాన్ని తెలుసుకున్న మధ్యాహ్న భోజన నిర్వాహకులు, అంగన్‌వాడీ కార్యకర్తలు, వసతిగృహ అధికారులు, బిక్కుబిక్కుమంటూ చైర్మెన్‌రాకకోసం ఎదురుచూశారు. వింజమూరుకు వచ్చిన విజయప్రతాప్‌రెడ్డి ముందుగా ఎఫ్‌సిఐ గోడౌన్‌ను తనిఖీ చేశారు. గోడౌన్‌లోని సరుకు నిల్వలను, రికార్డులను పరిశీలించారు. అనంతరం బిసికాలనీ అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించి పిల్లల హాజరు, ప్రభుత్వం సరఫరా చేస్తున్న సరుకు నిల్వలను పరిశీలించి టేక్‌హోమ్‌రేషన్ ఏవిధంగా పంపిణీ చేస్తున్నారో లబ్ధిదారులనడిగి తెలుసుకున్నారు. రికార్డులను పరిశీలించి పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. అనంతరం సాతానువారిపాళెంలో ఎండిఎం ద్వారా సరఫరా చేస్తున్న ప్రజా రవాణాపంపిణీ చేస్తున్న రేషన్ బియ్యాన్ని తనిఖీ చేసి పలు వివరాలను తెలుసుకున్నారు. కార్డుదారులకు సరుకులు సక్రమంగా అందించాలని సూచించారు. లెక్కలవారిపాళెంలోని అంగన్‌వాడీ కేంద్రాన్ని తనిఖీచేశారు. పిల్లల సంఖ్య కేంద్రానికి వచ్చేలా చూడాలన్నారు. అక్కడి నుండి స్థానిక బాలుర ఉన్నతపాఠశాలకు వచ్చి మధ్యాహ్న భోజనంను పరిశీలించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం అందిస్తున్నారా లేదా అని విద్యార్థులనడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు అందిస్తున్న భోజనాన్ని రుచి చూసి సంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తున్న మెనూ ప్రకారం భోజనం పెట్టాలన్నారు. నిర్వాహకుడు విజయకృష్ణారెడ్డిని అభినందించారు. ఈకార్యక్రమంలో ఐసిడిఎస్ పిడి హేనాసుజన్, సిడిపిఒ పద్మజాకుమారి, సూపర్‌వైజర్ శ్రీదేవి, తూనికల , కొలతల అధికారి కరిముల్లా, ఫుడ్‌సేఫ్టీ అధికారిణి ప్రణతి, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మాలకొండయ్య, ఆర్ఐ శిరాజ్, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఇతర శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# సచివాలయ భవనాలను పూర్తి చేయాలి



**నెల్లూరు కార్పొరేషన్, జూలై 14, ప్రభాతవార్త** జిల్లాలో ప్రభుత్వ ప్రాధాన్యత భవనాల క్రింద చేపట్టిన నూతన గ్రామ, వార్డు సచివాలయ భవనాలు, రైతు భరోసా కేంద్రాలు, వైఎస్సార్ విలేజ్ హెల్త్ క్లీనిక్‌ల నిర్మాణాలను ప్రభుత్వం సూచించిన నిర్ణీత గడువులోగా పూర్తి చేయుటకు చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా కలెక్టర్ ఎం.హరి నారాయణన్ పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కేఎస్.జవహర్ రెడ్డి శుక్రవారం ఉదయం వెలగపూడి సచివాలయం నుంచి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి ప్రభుత్వ ప్రాధాన్యత భవనాల నిర్మాణాల పురోగతి, వైద్య ఆరోగ్యశాఖ, జగనన్న విద్యా కానుక, పాఠశాలల్లో విద్యార్థుల హాజరు, నాడు-నేడు, స్త్రీ, శిశు సంక్షేమ, జగనన్నకు చెబుదాం, ఆడుదాం ఆంధ్ర తదితర అంశాలపై సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌కు కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణం నుంచి జిల్లా కలెక్టర్ ఎం.హరినారాయణన్ పాల్గొని జిల్లాలో ప్రభుత్వ ప్రాధాన్యత భవనాల కింద చేపట్టిన నూతన గ్రామ, వార్డు సచివాలయ భవనాలు, రైతు భరోసా కేంద్రాలు, వైఎస్సార్ హెల్త్ క్లీనిక్‌ల నిర్మాణాల పురోగతిని వివరిస్తూ ప్రభుత్వం సూచించిన నిర్ణీత గడువులోగా పూర్తి చేయుటకు చర్యలు తీసుకుంటున్నట్లు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి వివరించారు. సిమెంట్ కొరత కారణంగా భవనాల నిర్మాణాల్లో కాస్త జాప్యం జరుగుతుందని, పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టినట్లు చెప్పారు. అలాగే గ్రాస్ ఎన్‌రోల్‌మెంట్ రేషియో ప్రకారం బడి ఈడు పిల్లలందరూ బడిలో ఉండేలా చర్యలు చేపడుతున్నామని, గత రెండు రోజులుగా సచివాలయాలు, పాఠశాలలను తనిఖీ చేసి బడికి రాని విద్యార్థుల వివరాలను వాలంటీర్ల సర్వే ద్వారా తెలుసుకుని, వారంతా బడికి వెళ్లేలా కృషి చేస్తున్నట్లు చెప్పారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జాయింట్ కలెక్టర్ ఆర్.కూర్మనాధ్, పంచాయతీ రాజ్ ఎస్ఈ అశోక్‌కుమార్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ పెంచలయ్య, డీఆర్‌డీఏ పీడీ సాంబశివారెడ్డి, జడ్పీ సీఈఓ చిరంజీవి, డీఈఓ గంగా భవాని, సమగ్ర శిక్ష ఏపీసీ ఉషారాణి, సీపీఓ ఎస్.రాజు తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## ఉదయగిరి డిప్యూటి తహసిల్దారుగా చోడం శ్యామ్



**ఉదయగిరి జులై 14 ప్రభాతవార్త:** ఉదయగిరి మండలంలోని తహసిల్దారు కార్యాలయానికి నూతన డిప్యూటి తహసిల్దారుగా చోడం శ్యామ్ నియమితులైయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు నెల్లూరులోని ఫుడ్ కార్పోరేషన్ నుండి ఉదయగిరికి సాదరణ బదలీలలో భాగంగా రావడం జరిగిందని అన్నారు.మండలంలోని ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యలను తీర్చడానికి కృషి చేస్తానని అందుబాటులో ఉంటానని తెలిపారు.

## బూత్‌లెవల్ ఆపీసర్లతో సమీక్ష



**ఉదయగిరి జులై 14 ప్రభాతవార్త:** నియోజకవర్గ కేంద్రమైన ఉదయగిరిలోని ఎంపిడిఒ కార్యాలయం నందు వున్న శ్రీశక్తి భవన్‌లో జిల్లా ద్వామాపీడి వెంకట్రావ్ ఉదయగిరి,సీతారామపురం మండలాల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు బూత్ లెవల్ ఆఫీసర్లుగా నియమించబడిన ప్రతి ఒక్కరు జులై 21 వ తేది నుండిఆగష్టు 21 వ తేది వరకు మండలంలోని ప్రతి గ్రామంలో ప్రతి ఇంటిని సందర్శించి ఓటర్ నమోదు కార్యక్రమాన్ని,ఓటర్ సవరణ కార్యక్రమాన్ని పకడ్బందిగా నిర్వహించాలని ఆయన తెలిపారు. ఎవ్వరైనా విదులలో నిర్లక్ష్యం వహిస్తే ముందు వారు బదలీ అయిన 1950 ప్రజా ప్రాతినిద్య చట్టం కింద వారి మీద కఠిన చర్యలు తీసుకోబడతాయని అందుకు వారే బాద్యులని తెలిపారు.ఓటర్ నమోదు కార్యక్రమంలో అధికారులను సమన్వయం చేసుకుంటు స్థానిక నేతలతో కూడా మాట్లాడి పూర్తి వివరాలతో కార్యక్రమాన్ని పూర్తి చేయాలని తెలిపారు.ఈకార్యక్రమంలో ఉదయగిరి తహసిల్దారు జగదీష్‌బాబు, సీతారామపురం తహసిల్దారు షాజియా, అధికారులు పాల్గొన్నారు.

## కందుకూరు నియోజకవర్గం ఒంగోలు జిల్లాలోనే కొనసాగించాలి



**ఉలవపాడు,జూలై14,ప్రభాతవార్త:** కందుకూరు నియోజకవర్గాన్ని ఒంగోలు జిల్లాలోనే కొనసాగించే విధంగా ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని శుక్రవారం ఉలవపాడు తహశీల్దార్ ఆర్.బ్రహ్మయ్యకు 139బీసీ కులాల రాష్ట్ర జేఏసీ రాష్ట్ర చైర్మన్ మిరియం శ్రీనివాసులు,చాకిచెర్ల మాజీ సర్పంచ్ పడమేకల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో వినతిపత్రం సమర్పించారు.

## త్రిబుల్ ఐటీలో మెరిసిన ఉలవపాడు మండల ప్రభుత్వ పాఠశాల విద్యార్థినీవిద్యార్థులు

**ఉలవపాడు,జూలై14,ప్రభాతవార్త:** ఉలవపాడు ప్రభుత్వ పాఠశాలకు చెందిన డి.సిరివర్షిణి,శ్రీకాకుళంలో త్రిబుల్ ఐటీలో సీటు పొందారు.ప్రభుత్వ పాఠశాలలో చదివి త్రిబుల్ ఐటీలో విజయం సాధించిన విద్యార్థినీ విద్యార్థులకు మండల విద్యాశాఖ అధికారి ఎం.వి.వి ప్రసాద్‌రావు అభినందనలు తెలిపారు.

## దళితులకు, గిరిజనులకు భూపంపిణీ చేయాలి




**అల్లూరు, జులై 14 ప్రభాతవార్త:** అల్లూరు మండలంలోని దళిత, గిరిజనులకు తక్షణమే భూపంపిణీ చేయాలని శుక్రవారం తహశీల్దార్ కార్యాలయం వద్ద దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఎస్.మల్లి ఆధ్వర్యంలో నిరసన చేపట్టి తహశీల్దార్ చంద్రశేఖర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అల్లూరు మండలంలోని దళిత, గిరిజన కాలనీలకు చెందిన నిరుపేదలు భూమి లేక, జీవనోపాది లేక దుర్భరమైన జీవనం అనుభవిస్తున్నారని తెలిపారు. జీవో నెం.84 ప్రకారం భూపంపిణీ చేయాలని ప్రభుత్వం నిర్దేశించిందని జగనన్న ఆశయాన్ని దెబ్బతీయకుండా భూపంపిణీ చేపట్టాలని కోరారు. మండలంలోని నార్తుఆములూరులో 363 సర్వే నెంబరులో వందల ఎకరాలలో గ్రావెల్ తవ్వి భూములు లేకుండా చేశారని తెలిపారు. అలాగే బోగోలు మండలంలోని తిప్ప సెంటర్‌లో ఇదే విధంగా జరుగుతుందని తెలిపారు. పేదలకు అన్యాయం చేయకుండా భూపంపిణీ చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. అక్రమంగా గ్రావెల్ తరలిస్తున్న వారిపై పిడి యాక్ట్ చట్టం ప్రకారం చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో అల్లూరు మండలంలోని దళిత, గిరిజనులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రెడ్‌క్రాస్‌లో వన్ మిలియన్ వాలంటీర్స్ నమోదు



**కావలి, జులై 14 ప్రభాతవార్త:** కావలి రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో సమాజ సేవ చేయాలనుకున్న వారు వాలంటీర్లుగా పేర్లు నమోదు చేసుకోవాలని రెడ్‌క్రాస్ రాష్ట్ర పాలకమండలి సభ్యులు డాకారపు రవిప్రకాష్ తెలిపారు. శుక్రవారం కావలి రెడ్‌క్రాస్ కార్యాలయంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ సూచనల మేరకు రెడ్‌క్రాస్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ ఎ.శ్రీధర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి అశ్వినికుమార్ పరిడలు పది లక్షల మంది నూతన వాలంటీర్ల నమోదు కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు. రెడ్‌క్రాస్ వాలంటీర్‌గా స్వచ్ఛందంగా సేవ చేయదలిచిన వారు గూగుల్ ప్లే స్టోర్ నుండి ఎపి రెడ్‌క్రాస్ యాప్‌ని డౌన్‌లోడ్ చేసుకోవాలని సెల్ ద్వారా చూపించాలన్నారు.పేరు ఇతర వివరాలను నమోదు చేసుకోవాలన్నారు. 8 నుండి 12 తరగతి లోపు విద్యార్థులు జూనియర్ రెడ్‌క్రాస్‌లోను, డిగ్రీ, ఆపై చదివే విద్యార్థులు యూత్ రెడ్‌క్రాస్‌లో నమోదు చేసుకోవాలన్నారు. విద్యార్థులు కానీ 15 నుండి 40 సంవత్సరాల లోపు వయసు కల్గిన వారు రక్తదానం, విపత్తుల సమయాలలో సహాయం, వైద్యశిబిరాలు నిర్వహణ, పర్యావరణ పరిరక్షణ, ప్రాథమిక చికిత్స శిక్షణ, తదితర ఆసక్తి గల విభాగాలలో వాలంటీర్లుగా చేరాలని ఆయన కోరారు. మరేమైనా వివరాలు కోసం కావలి రెడ్‌క్రాస్ కార్యాలయాన్ని సంప్రదించాలని కోరారు.

## పవన్‌కళ్యాణ్ ఫ్లెక్సీ దహనం

**మర్రిపాడు,జులై14ప్రభాతవార్త:** ఇటీవల జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్‌కళ్యాణ్ ఆంధ్రప్రదేశ్‌లోని వాలంటీర్‌స వ్యవస్థపై చేసిన వ్యాఖ్యలకు మనస్థాపానికి గురైన వాలంటీర్లు మండల కేంద్రమైన మర్రిపాడులో ఎంపిడిఒ కార్యాలయం నుండి బస్టాండు సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈసందర్బంగా మండల వైసిపి మాజీ కన్వీనర్ గంగవరపు శ్రీనివాసులునాయుడు , ఎంపిటిసి సభ్యులు హజరత్‌రెడ్డి, చంద్రా నారాయణస్వామిలు మాట్లాడుతూ ప్రజలకు సేవ చేయాలనే సదుద్దేశంతో వాలంటీర్ వ్యవస్థ ఏర్పాటు చేసి ప్రజల సమస్యలను పరిష్కరించే దిశగా అడుగులు వేస్తున్నారని అటువంటి వాలంటీర్సను కించపరిచే విధంగా అనుచిత వాఖ్యలు చేయడం సబబు కాదని , వాలంటీర్స్‌పై విమర్శలు చేసే హక్కు , స్థాయి పవన్‌కళ్యాణ్‌కు లేదని , కనీసం ఒక్కఎమ్మెల్యే సీటు కూడా సాధించలేని వ్యక్తికి వాలంటీర్లపై విమర్శలు చేసే హక్కుల లేదన్నారు. ఈసందర్బంగా మర్రిపాడు మండలంలోని వాలంటీర్స్ మాట్లాడుతూ ప్యాకేజీ స్టార్‌గా నిలిచిన తను ఎక్కడ కష్టపడి ప్రజలకు సేవ చేసే మేమెక్కడ అంటూ విమర్శలు చేశారు. అనంతరం పవన్‌కళ్యాణ్ ఫ్లెక్సీని వలంటీర్ , వైసిపి నాయకులు పెట్రోల్‌పోసి తగులబెట్టారు. ఈకార్యక్రమంలో వైసిపి కన్వీనర్ బొర్రా సుబ్బిరెడ్డి, ఏపిలగుంట ఎంపిటిసి సభ్యులు హజరత్‌రెడ్డి, దుద్దుగుంట జయరామిరెడ్డి , చంద్రా నారాయణస్వామి, ఉర్లగంటి శ్రీనివాసులురెడ్డి, ప్రతాప్, వాలంటీర్స్ పాల్గొన్నారు .

## కాపు భవన ప్రారంబోత్సవానికి కదలిరండి

**కలిగిరి,జూలై14,ప్రభాతవార్త;**ఈనెల 16న నెల్లూరులో ప్రారంబోత్సవం జరుపుకుంటున్న కాపు(బలిజ)బవనం ప్రారంబోత్సవకార్యక్రమానికి కలిగిరిమండలంనుండి కాపుసోదరులు విరివిగా తరలిరావాలని కలిగిరి మండల కాపునాయకులు ఒక్రపకటనలో కోరారు.కాపుసోదరుల చిరకాలకోరికయైన కాపుభవనం ఎట్టికేలకూ ప్రభుత్వ0 నిర్మించి ఈనెల16 ఆదివారం నెల్లూరు ఇరుకుళ పరమేశ్వరి గుడి సమీపంలో ప్రారంబించనుందన్నారు. కాపుసోదరులకల నెరవేరనున్న వేళ ప్రతిఒక్కరూ ఈ కార్యమ్రాన్ని జయప్రదం చేయాలన్నారు.

## మువ్వల వెంకట నారాయణ మృతి తీరని లోటు

**కావలి, జులై 14 ప్రభాతవార్త:** ప్రముఖ న్యాయవాది, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మువ్వల వెంకట నారాయణ మృతి ఆయా రంగాలకు తీరని లోటు అని కావలి మాజీ ఎజిపి, టిడిపి లీగల్ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు న్యాయవాది పోట్లూరి శ్రీనివాసులు తెలిపారు. శుక్రవారం కావలిలోని నివాసంలో మువ్వల పార్థీవదేహాన్ని సందర్శించి పూలమాల వుంచి నివాళులర్పించారు. కుటుంబ సభ్యుల్ని పరామర్శించారు. అనంతరం ఆయన మాట్లాడారు. కడు పేదరికం నుంచి యం.వి.నారాయణ అంచెలంచెలుగా ఎదిగి తన జన్మస్థలం కావలికి, నెల్లూరు జిల్లాకు ఎంతో పేరు ప్రఖ్యాతలు తెచ్చారని పోట్లూరి తెలిపారు. స్వర్గీయ నందమూరి తారక రామారావుకు నారాయణ మంచి అభిమాని అని తెలిపారు. ఎన్టీఆర్ నారాయణలోని మంచి వ్యక్తిత్వాన్ని, గుణగణాల్ని గుర్తించి బైఎలక్షన్స్‌లో కావలి టిడిపి ఎమ్మెల్యే పోటీ చేసేందుకు అవకాశం ఇచ్చారన్నారు. ఎన్టీఆర్‌కు, చంద్రబాబునాయుడుకు ఎంతో విధేయుడుగా పార్టీలో కొనసాగారన్నారు. ఆగ్రో ఇండస్ట్రీస్ డైరెక్టర్‌గా మువ్వలను ఎన్టీఆర్ నియమించారన్నారు. న్యాయవాదిగా నెల్లూరు, ప్రకాశం, గుంటూరు జిల్లాల్లో మంచి పేరు గడించారన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో హైకోర్టు న్యాయవాదిగా మంచి పేరు తెచ్చుకున్నారన్నారు. ఆయన దగ్గర జూనియర్ న్యాయవాదులుగా పనిచేసిన తన లాంటి వారు ఎంతోమంది మంచిస్థాయిలో వున్నారన్నారు. ఆయన మృతి తీరని లోటు అన్నారు.

## నానో యూరియాపై రైతులకు సూచనలు



**తోటపల్లి గూడూరు, జులై 14, ప్రభాతవార్త :** స్థానిక వెలుగు కార్యాలయంలో శుక్రవారం వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో సలహా మండలి సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఇందుకూరుపేట ఏడీఏ రాజకుమార్, తోటపల్లి గూడూరు మండల వ్యవసాయాధికారి శిరీష రాణి రైతాంగానికి పలు సూచనలు చేశారు. ప్రధానంగా ఈ క్రాప్ తప్పక నమోదు చేసుకోవాలని దాని వల్ల పంట నష్టాలకు ఇన్సు రెన్స్ ద్వారా రాయితీ లభిస్తుందని తెలిపారు. సలహా మండలి సభ్యులు తమకు గడ్డి కోత యంత్రాలు, స్ప్రేయర్లు, టార్పాలిన్ పట్టలు, పనిముట్లు సబ్సిడీ ద్వారా అందించాలని కోరారు. ఈ విషయమై తాము ఇండెంట్ పెట్టి ఉన్నామని, అవి రాగానే అందిస్తామన్నారు. ఇప్కోసేల్స్ మేనేజర్ లక్ష్మీనారాయణ ఇప్కో నానో యూరియా, నానో డీఏపీ ప్రయోజనాలను వివరించారు. వెటర్నరీ డాక్టర్ శ్రీనివాసులు సబ్సిడీపై గడ్డి విత్తనాలు, పిల్లిపెసర అందిస్తున్నట్లు తెలిపారు. తర్వాత పాపిరెడ్డిపాలెంకు చెందిన రైతుల పంట పొలాలను వ్యవసాయాధికారులు సందర్శించారు. ఈ సందర్భంగా రైతులు పెంచలయ్య, రాధయ్యనానో డీఏపీ తమ పొలాల్లో ఉపయోగించామని మంచి ఫలితాలు వచ్చాయని తెలిపారు. దీని వల్ల తాము ప్రయోజనం పొందినట్లు తెలిపారు. ఏడీఏ రాజకుమార్ మాట్లాడుతూ తక్కువ అధిక ఆదాయం అధిక దిగుబడులు సాధించడమే కాక పర్యావరణం రహితం పోషకాల వృద్ధి తక్కువ ధరకు నానో యూరియా, నానో డీఏపీ లభిస్తుందన్నారు. ఇప్కో సేల్స్ మేనేజర్ లక్ష్మీనారాయణ తమ ప్రొడక్ట్ వివరాలను తెలిపారు. ఈ పరిశీలనలో ఏఏ షర్మిల, రైతులు పాల్గొన్నారు.

## డైట్ కళాశాలలో కొనసాగుతున్న ఉపాధ్యాయుల శిక్షణ



**ఇందుకూరుపేట, జూలై 14, ప్రభాతవార్త :** మండలంలోని పల్లిపాడు ప్రభుత్వ డైట్ కళాశాలలో శుక్రవారం రెండో రోజు మాజిక్ బస్ జీవన నైపుణ్యాల శిక్షణా కార్యక్రమంపై ఉపాధ్యాయులు శిక్షణ జరిగింది. ఈ శిక్షణాలో భాగంగా జిల్లా సైన్స్ సెంటర్ క్యూరేటర్ ఎన్.సుబ్రహ్మణ్యం తాను స్వయంగా తయారు చేసిన 'మూన్ గ్లోబ్' ప్రిన్సిపాల్ డాక్టర్ పి.రమేష్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. అనంతరం చంద్రయాన్ ప్రయోగం గురించి వివరించారు. ఈ శిక్షణ మూడు రోజులు పాటు నాన్ రెసిడెన్సియల్ విధానాల్లో జరుగుతుందని ప్రిన్సిపాల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ డైట్ అధ్యాపకులు కే.వెంకటేశ్వరరావు, రాష్ట్ర వ్యాయామ విద్య ప్రాంతీయ పరిశీలకులు కే.వెంకటేశ్వరరావు, రాష్ట్ర వ్యాయామ విద్య ప్రాంతీయ పరిశీలకులు డాక్టర్ మహబూబ్ భాష, రాష్ట్ర రిసోర్సు పర్సన్‌లు ఎస్.బోయదాసు, కే.విజయచంద్ర, డి.నర్సింగరావు, మాజిక్ బస్ సిబ్బంది దేవిడ్, రేవంత్, వి.సుకన్య, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

## గడపగడపలో జగనన్న సంక్షేమ పథకాలు- ఎమ్మెల్యే ప్రసన్న



**ఇందుకూరుపేట, జూలై 14, ప్రభాతవార్త :** రాష్ట్రంలోని ప్రతి గడపలో జగనన్న సంక్షేమ పథకాల జల్లు వెల్లివిరుస్తుందని కోవూరు ఎమ్మెల్యే నల్లపురెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని కొమరిక గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే నల్లపురెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి పాల్గొని ఇంటింటికి తిరిగి వైకాపా ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించి వారికి అందిన పథకాల గురించి తెలిజేసి కరపత్రాలను పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజలందరికి సంక్షేమ పథకాలు సచివాలయ వ్యవస్థ, వాలంటీర్ వ్యవస్థ ద్వారా ఇళ్ల వద్దకే చేరుతుందే, ప్రతిపక్షాలు తప్పుడు ప్రచారాలు చేస్తూ ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నాయని అన్నారు. ప్రతిపక్షాల ప్రభుత్వంపై చేస్తున్న అసత్య ప్రచారాలను ఖండించారు. ఈ కార్యక్రమంలో మండల వైకాపా కన్వీనర్ మావులూరు శ్రీనివాసులురెడ్డి, ఏపీఎల్‌డీఏ చైర్మన్ గొల్లపల్లి విజయ్‌కుమార్, ఆయా శాఖల అధికారులు, స్థానిక సర్పంచ్, వైకాపా నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించండి



**వరికుంటపాడు, జులై 14, ప్రభాతవార్త:** ఉపాధ్యాయుల బదిలీల అనంతరం ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఎ.పి.టి.ఎఫ్ జిల్లా కార్యదర్శిడి మాల్యాద్రి డిమాండ్‌చేశారు.మండలంలోని పలు పాఠశాలల్లో శుక్రవారం ఎ.పి.టి.ఎఫ్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈసందర్బంగ జిల్లా కార్యదర్శి డి.మాల్యాద్రి మాట్లాడుతు ఉపాధ్యాయ బదిలీలు జరిగి నెలరోజులు దాటినా నేటికి జీతాలు అందక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కాబట్టి వారికివెంటనే జీతాలు చెల్లించాలని విద్యాశాఖాదికారులు చర్యలు తీసుకోవాలన్నారు.పదోన్నతులలో నిబంధనలను నిక్కచ్చిగ పాటించాలని సి.పి.ఎస్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విదానాన్ని అమలు చేయాలన్నారు.ఈకార్యక్రమంలో ఆశాఖ మండల అధ్యక్ష,ప్రధానకార్యదర్శులు డి బాలకృష్ణ,ఎం జిలానీబాష,తదితరులు పాల్గొన్నారు.

## త్రిపుల్ ఐటికి ఏడుగురు విద్యార్థులు ఎంపిక



**పొదలకూరు జులై 14 ప్రభాతవార్త:** పొదలకూరు డిఎల్‌ఎన్ఆర్ బాలికల హైస్కూల్ నుండి 7 మంది విద్యార్థులు ఎంపికైయ్యారు.2022-23 సంవత్సరాలకు సంబందించి త్రిపుల్ ఐటికి ఈ విద్యార్థులు ఎంపికకాగా వారిని ఉపాధ్యాయులు అభినందించారు.నూజివీడు,ఇడుపలపాయి, శ్రీకాకుళంలోని కళాశాలలో ఈ విద్యార్థులు సీటు సాధించారు. వారిలో అచ్చి వైష్ణవి, తేజశ్రీ,సాయిభార్గవి, అజ్మాత్ అనే నలుగురు విద్యార్థులు నూజివీడు కళాశాలలో సీటు సాదించగా,తేజస్వీని శ్రీవిద్య అనే విద్యార్దినులు ఇడుపులపాయ కళాశాలలో సీటు సాధించారు. జయ,లాస్య,ప్రియ శ్రీకాకుళం కళాశాలలో సీటు సాధించారు. ప్రభుత్వ పాఠశాలలో పదోవతరగతి విద్యనభ్యసించి సీటు సాధించేందుకు కృషి చేసిన పాఠశాల ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులకు పేరెంట్స్ కమీటి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.

## ప్రభుత్వ పథకాలన్నీ అందుతున్నాయా అమ్మా!



**కలిగిరి, జూలై14, ప్రభాతవార్త;** జగనన్న ప్రభుత్వంలో ముఖ్యమంత్రి ప్రవేశపెట్టిన పథకాలన్నీ ప్రతిఒక్కరికీ అందుతున్నాయా అమ్మా! అంటూ మహిళలను ఆప్యాయంగా పలకించారు వైసిపి ఉదయగిరి సమన్వయ కర్త మేకపాటి రాజగోపాల్‌రెడ్డి. శుక్రవారం కలిగిరి మండలంలోని కుమ్మరకొండూరు పంచాయితీలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో రాజగోపాలరెడ్డి పాల్గొన్నారు. ఈసందర్భంగా ప్రతి ఇంటికీ వెళ్లిన ఆయన ఆకుటు ంభసభ్యులతో కలవడమే కాకుండాప్రభుత్వ పథకాలు అందుతున్నాయా! అమ్మవడి వచ్చిందా, రైతు బరోసా అందుతుందా, సకాలంలో పెంచన్లు ప్రతిఒక్కరికీ అందుతున్నాయా! అంటూ ప్రతిఒ క్కర్నీ పలుకరిస్తూ ముందుకు పోతున్నారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎవరికైనా అర్హులైనవారికి ప్రభుత్వ పథకాలు అందకపోతే సచివాలయశిబ్బంది దగ్గరుండివారికి పథకాలు వచ్చేవిదంగా కృషిచేయాలని ఈ విషయంలో పార్టీలకు అతీతంగా వాలెంటీర్లు, సచివాలయ శిబ్బంది అధికారులు పనిచేసి ప్రభుత్వానికి మంచి పేరుతేవాలన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకరంగా తీసుకున్న జగనన్న సురక్షపథకం ప్రతి ఇంటి తలుపుత ట్టాలన్నారు.ఈ విషయంలో ఎక్కడా ప్రజలకు ఇబ్బందులురానీయకుండా చూడాల్సిన భాద్యత అధికారులపై ఉండాలన్నారు.అధికారులు, ప్రజాప్రతినిదులు కలసి పనిచేసి ప్రభుత్వానికి మంచిపే రుతీసుకు రావాలన్నారు.మొదటి సారి తమ పంచాయితీకి వచ్చిన మేకపాటికి గ్రామంలో అపూర్వస్వాగతం లబించంది. మేళ తాళాలతో పూర్ణకుభంతో గ్రామస్తులు స్వాగతం పలుకగా ఐకేపి శిబ్బంది, అదికారులు రాజగోపాలరెడ్డిని పూలతో స్వాగతం పలికారు. ఈకార్యక్రమంలో గ్రామసర్పంచి నోటిమల్లికార్జునరెడ్డి,నాయకులు నోటి జనార్ద నప్రడ్డి, జడ్పీటీసి పాలూరి మాల్యాద్రిరెడ్డి,మండల కన్వీనర్ కాటం రవీంద్రారెడ్డి, బోరెడ్డి గంగదర్‌రెడ్డి, వింజమూరు మండల సొసైటీ అద్యక్షులు జూపల్లి రాజా ,కుదుములదిన్నిపాడుసొసైటీ అద్యక్షులు మొలకా శ్రీనివాసులు,మండల తాసిల్దారు రామక్రిష్ణ, యంపిడిఒకళాదరరావు, యస్ఐసూర్య ప్రకాష్‌రెడ్డి,ఐకెపి ఎపియం కె.సుజాత, సిసిలు లక్ష్మీనరసయ్య, వైసిపి నాయకులు, కార్యకర్తలు మండల నాయకులు పాల్గొన్నారు.

## పుట్టే షావలి దర్గాలో గంధమహోత్సవ వేడుకలు



**కావలి, జులై 14 ప్రభాతవార్త:** కావలి పట్టణ జాతీయ రహదారిపై రాజస్థాన్ టీ స్టాల్ సమీపాన వేంచేసి వున్న హజరత్ సయ్యద్ ఫక్రుద్దీన్ బాబా ఉరఫ్ పుట్టే షావలి రహమతు లేహి వారి దర్గాలో శుక్రవారం గంధ మహోత్సవ వేడుకలు ప్రారంభమయ్యాయి. దర్గా ప్రాంతం విద్యుత్ దేదీప్యమాన అలంకారాలతో అందరిని ఆకర్షిస్తుంది. 14వ తేది నుంచి 19వ తేది వరకు వివిధ ప్రత్యేక కార్యక్రమాలు జరుగుతున్నట్లు నిర్వాహకులు తెలిపారు. హిందూ, ముస్లిం సోదరులు గంధ మహోత్సవంలో పాల్గొని దర్గాలో ప్రార్ధనలు చేశారు.

## ఎస్సీ,ఎస్టీ కాలనీలలో పారిశుధ్యాన్ని మెరుగుపర్చాలి



**కావలి,జులై 14 ప్రభాతవార్త:** కావలి మున్సిపాల్టీ పరిధిలో అట్టడుగు పేద ప్రజలు నివసిస్తున్న ఎస్సి,ఎస్టీ కాలనీలలో పారిశుధ్యాన్ని వెంటనే మెరుగుపర్చాలని ఎస్సీ,ఎస్టీ జిల్లా విజిలెన్స్ కమిటీ సభ్యులు, కావలి న్యాయవాది ఇసకల సాయిప్రసాద్ తెలిపారు. శుక్రవారం కావలి మున్సిపల్ కమిషనర్ కిరణ్‌ని కలిసి ఆయన వినతి పత్రం అందజేశారు. అనంతరం మాట్లాడారు. చెత్తాచెదారాలకు నిలయాలుగా ఎస్టీ, ఎస్టీ కాలనీలు అలరారుతున్నాయని ఆయన తెలిపారు. పేరుకుపోయిన చెత్తాచెదారాల నుండి వస్తున్న దుర్గంధానికి దోమలు, ఈగలకు ప్రజలు రోగాల బారినపడుతున్నారని తెలిపారు. పట్టణంలోని ప్రతి వీధిలో చెత్తాచెదారాలు దర్శనమిస్తున్నాయన్నారు. కాలువలలో మురికినీరు పొంగిపొర్లి రోడ్ల మీదకు వస్తున్నాయన్నారు. కుక్కల బెడద ఎక్కువగా వుందన్నారు. మున్సిపల్ కమిషనర్ కిరణ్, స్పెషలాఫీసర్ శీనానాయక్‌లు కావలి పట్టణ పరిశుభ్రతపై దృష్టి సారించాలని ఆయన డిమాండ్ చేశారు.

## ఓటరు జాబితా తయారీపై శిక్షణా తరగతులు



**వింజమూరు,జులై14ప్రభాతవార్త:**ఓటర్ల జాబితాను సమగ్రంగా తీర్చిదిద్దే లక్ష్యంలో భాగంగా శుక్రవారం వింజమూరు మండల పరిషత్ సమావేశ మందిరంలో శిక్షణా తరగతులు నిర్వహించారు. ఉదయగిరి అసెంబ్లీ నియోజకవర్గం ఎలక్ట్రోల్ రిజిస్ట్రేషన్ అధికారి, ద్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్ అధ్యక్షతన వింజమూరు, కొండాపురంమండలాల్లోని బూత్‌లెవల్ అధికారులకు ఓటర్ల జాబితాలోని మార్పులు , చేర్పులపై ప్రత్యేకంగా పలు సూచనలు చేస్తూ ఖచ్చితంగా జాబితాల తయారీ గురించి శిక్షణా తరగతులు నిర్వహించారు. 2024లో జరగబోయే ఎన్నికలకు ఓటరు జాబితా తయారు చేయాలన్నారు. అర్హత కలిగిన వయోజనులందరిని ఓటర్లుగా నమోదు చేయాలని , ఓటరు జాబితాల్లోని తప్పులను సరిదిద్దాలన్నారు. ఈకార్యక్రమంలో స్థానిక తహసిల్దార్ చొప్పా రవీంద్రబాబు, కొండాపురం తహసిల్దార్ హుసేన్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## ఫుడ్ కమిషన్ చైర్మన్‌ను కలసిన హెచ్.డబ్లు.ఒ, జె.ఎ.సి నేతలు



**సీతారామపురం,జులై14,ప్రభాతవార్త:** దీర్ఘకాలికంగ అపరిష్కృతంగవున్న హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్సు సమస్యలను పరిష్కరి ంచాల్సిందిగ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బి.సి,ఎస్. సిఎస్.టి,హెచ్.డబ్లు.ఒ సంఘం జాయింట్ యాక్షన్‌కమిటి నాయకులు జిల్లా పర్య టనలోవున్న ఫుడ్‌కమిషన్‌చైర్మన్ విజయప్ర తాప్‌రెడ్డిని కలసి వినతిపత్రాన్ని అందజేశారు.బి.సి,ఎస్.సి,ఎస్.టి శాఖల జె.ఎ.సి కన్వీనర్ డాక్టర్ ఆవుల నరసింహం,చైర్మన్ రాంబాబు,కోశాదికారి వెంకటరమణారెడ్డి,సాంఘిక సంక్షేమశాఖ హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్స్ రాష్ట్ర అధ్యక్షులు విజయ్‌కుమార్,తదితరులు ఫుడ్‌కమిషన్ చైర్మన్ విజయప్రతాప్‌రెడ్డిని కలసి ఈయేడాది జూన్ మాసంనుంచి అమలుకావల్సిన ప్రభుత్వ జి.ఒ ఎమ్.ఎస్ నంబర్8 ప్రకారం కాలేజి హాస్టల్ విద్యార్ధికి 1600 రూపాయలు,ప్రీమెట్రిక్ హాస్టల్ విద్యార్ధికి 1400రూపాయలు పెంచడం జరిగిందని దాని ప్రకారం మెనుకూడా అమలు చేయాల్సిందిగ ఆదేశించి వున్నారని పేర్కొన్నారు.ఇదే జి.ఒలో మెనుతోపాటు క్వాంటిటి కూడా ఇచ్చివున్నారని అయితే ప్రస్తుత ధరల ప్రకారం ఇవ్వడంలేదని 2018లో విడుదల చేసిన జి.ఒ నంబర్82లోని మెను మాత్రమే ఇవ్వడం జరిగిందని ప్రభుత్వం ఇచ్చిన 1600వందల రూపాయలు ఒకరోజుకు కాలేజి విద్యార్దికి 53.33రూపాయలు మాత్రమే వస్తుందని ఆయన వివరించారు.అదే జీ.ఒలో వున్న క్వాంటిటి ప్రకారం జిల్లా డి.పి.సి ధరలతో పోల్చిచూస్తే ఒకరోజుకు విద్యార్ధికి అయ్యేఖర్చు73.83 రూపాయలు అవుతుందని దాదాపు 20.50రూపాయలు అదనంగ వసతిగృహ సంక్షేమాదికారి వెచ్చించాల్సి వస్తుందని ఈదామాష ప్రకారం ప్రీమెట్రిక్ మిగిలిన విద్యార్దులకు కూడా ప్రభుత్వ దామాషాకు మార్కెట్ ధరలకు చాలా వ్యత్యాసంగ వున్నందున అనేకసమస్యలను ఎరుర్కోవలసి వస్తుందని వారు ఆవేదన వ్యక్తంచేశారు.దరలతో నిమిత్తంలేకుండ నిత్యావసర సరకులను ప్రభుత్వంద్వార సరఫరా చేసినట్లయితే ప్రభుత్వం నిర్దేశించిన మెనూప్రకారం విద్యార్దులకు ఆహారపదార్ధాలను అందించగలమని మెను అమలు చేయడంలో హెచ్.డబ్లు.ఒలు పడుతున్న ఇబ్బందులను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళి తగు న్యాయం చేయాలని వారు విజ్ఞప్తిచేశారు.

## ఇస్రో శాస్త్రవేత్తలకు అభినందనలు తెలిపిన అబ్దుల్‌అజీజ్

**నెల్లూరు జూలై 14, ప్రభాతవార్త-వైద్యం:** అత్యంత క్లిష్టమైన ప్రయోగం చంద్రయాన్-3విజయవంతానికి అహర్నిశలు కృషి చేసిన శ్రీహరికోటలోని సతీష్‌ధావన్ అంతరిక్ష కేంద్రంలో భారత ఇస్రో శాస్త్రవేత్తలకు నెల్లూరు పార్లమెంటు టీడీపీ అధ్యక్షుడు, నెల్లూరు రూరల్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ షేక్ అబ్దుల్‌అజీజ్ అభినందనలు తెలిపారు. శుక్రవారం నగరంలోని హరనాథపురంలోని అబ్దుల్‌అజీజ్ నివాసంలో చంద్రయాన్-3 విజయవంతం సందర్భంగా విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇస్రో ప్రపంచంలోనే గొప్ప అధ్యయన, ప్రయోగ కేంద్రంగా నిలుస్తుందని ఇలాంటి విజయాలు మరెన్నో సాధించాలని అబ్దుల్ ఆకాంక్షించారు. ఈ ప్రయోగం విజయవంతం కావడం పరిశోధన రంగంలో మరో కీలక మైలురాయని ఆయన కొనియాడారు.

## అంగన్‌వాడీ కేంద్రాలు పరిశీలన



**బుచ్చి జులై 14 ప్రభాతవార్త**మండలంలోని పంచేడు మెయిన ,హరిజనవాడ అంగన్‌వాడీ కేంద్రాలను సూపర్‌వైజర్ కె .ఉమా పరిశీలించారు. ఈ సందర్భంగా సెంటర్లలో రికార్డులు పరిశీలించి అంగన్‌వాడీ కార్యకర్తలకు పలుసూచనలు చేశారు. కొంతమంది గర్భవతుల ఇండ్లకు వెళ్లి గృహ సందర్శన చేశారు. ఎనిమిక్ గర్భవతుల ఇండ్లకు వెళ్లి వారి వివరాలు తెలుసుకొని వారికి పలు సూచనలు ఇచ్చారు. స్టాక్ రిజిష్టర్ పరిశీలించారు. ఈకార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు మస్తానమ్మ, యశోద ఆయాలున్నారు.

## 16న భవన నిర్మాణ కార్మికుల సమావేశం

**బిట్రగుంట, జులై 14 ప్రభాతవార్త** మండల కేంద్రమైన బోగోలులోని సిఐటియు కార్యాలయంలో ఈ నెల 16వ తేదిన భవన నిర్మాణ కార్మికుల సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు భవన నిర్మాణ కార్మిక సంఘం అను బంధ సంస్థ అయిన సిఐటియు మండల శాఖ కార్యదర్శి సి.నరహరి ఒక ప్రకటనలో తెలిపారు. మండ లంలోని భవన నిర్మాణ కార్మికులందరూ ఈ సమావేశానికి హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## ఆదరణ కేంద్రానికి ఇన్వర్టర్ బహుకరణ



**బిట్రగుంట, జులై 14 ప్రభాతవార్త** బోగోలు మండ లం ముంగమూరు భవానీ ఎడ్యుకేషనల్ సొసైటీ ఆ ధ్వర్యంలో నిర్వహించబడుతున్న ఆదరణ కేంద్రానికి కావలి ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి నర్సింగ్ సూ పరింటెండెంట్ డాక్టర్ జి.ప్రసూన శుక్రవారం 20 వేల రూపాయలు విలువ చేసే ఇన్వర్టర్‌ని వితరణగా అందజేశారని ఆదరణ కేంద్ర డైరెక్టర్ కె.సింహాద్రి రావు తెలిపారు. ఆదరణ కేంద్రంలో చేపడుతున్న సే వా కార్యక్రమాలకు తనవంతు సాయంగా ఇన్వర్టర్‌ని బహుకరించినందుకు దాతకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రధాని నరేంద్ర మోడీ 9 సంవత్సరాల పాలన విజయోత్సవాలు

**కావలి రూరల్, జులై 14 ప్రభాతవార్త** ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 9 సంవత్సరాల విజయోత్సవాలను భారతీయ జనతా పార్టీ అధిష్టానం ఆదేశాల మేరకు జాతీయ మహిళా మోర్చ అధ్యక్షురాలు నిర్మలా కిషోర్, రాష్ట్ర జిఎస్ సెల్ఫీ ఇన్‌చార్జ్ గీతామాధురి, జిల్లా మహిళా మోర్చ అధ్యక్షురాలు రాజేశ్వరీ సూచనలతో మహిళా మోర్చ జిల్లా ఉపాధ్యక్షురాలు పద్మావతి శ్రీదేవి ఆధ్వర్యంలో కావలి పట్టణంలోని చంద్రబాబునగర్, కావలి రూరల్ మండలంలోని మన్నంగిదిన్నె గ్రామంలో వంద ఇళ్లకు వెళ్లి ప్రధాని నరేంద్ర మోడీ 9 సంవ త్సరాల పాలన విజయాలపై తెలియజేశారు. విద్యలక్ష్మి, సుకన్య యోజన, కిసాన్ అన్న యోజన, ఆవాస యోజన, తదితర పథకాలు గురించి తెలియజేశారు. రైతులను కలిసి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ వేసే డ బ్బులు అందుతున్నాయా అని అడిగి తెలుసుకున్నారు. రేషన్ బియ్యం అందుతుందా లేదా అని తెలుసు కున్నారు. విద్యలక్ష్మి, సుకన్య యోజన పథకాలకు దరఖాస్తు చేసుకోవడం తెలియకపోతే తనను సంప్రదిస్తే సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన పథకాలకు సంబంధించిన కర పత్రాలను పంపిణీ చేసి మహిళలతో సెల్ఫీలు తీసుకొని 100 క్రోర్స్ సెల్ఫీ యాప్‌లో పెట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో కావలి పట్టణ మాజీ సెక్రటరీలు శేషమ్మ, ఉమామహేశ్వరి, రేవతి, నాగవల్లి, ఉమా, కొం డమ్మ, ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

## హైకోర్టు న్యాయవాది యం.వి.నారాయణకు నివాళులర్పించిన డాక్టర్ నాయుడు

**కావలి రూరల్, జులై 14 ప్రభాతవార్త** హైకోర్టు న్యాయవాది, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ముప్వల వెంకట నారాయణ నమ్మిన సిద్దాంతాల కోసం, నమ్మిన పార్టీ కోసం చివరి వరకు నిలబడి అనారోగ్యంతో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న కావలి మాజీ మున్సిపల్ చైర్మన్, ప్రముఖ సర్జన్ డాక్టర్ ఎన్.ప్రభాకర్‌నాయుడు శుక్రవారం కావలిలోని ఆయన స్వగృహానికి వెళ్లి నారాయణ పార్దీవదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన మృతికి కారణాలను నారాయణ కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. ధైర్యంగా వుండాలని కోరారు. అనంతరం ముప్వల వెంకట నారాయణకు డాక్టర్ ప్రభాకర్‌నాయుడుకు వున్న సాన్నిహిత్యాన్ని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి లీగల్ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎజిపి పోట్లూరు శ్రీనివాసులు, టిడిపి రాష్ట్ర మైనార్టీ సెల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ షేక్ మస్తాన్, లోకసత్తా నాయకులు యం.మాలకొండారెడ్డి, పిఆర్వో అక్కిలిగుంట ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన సాంకేతిక పద్దతులపై రైతుల్లో అవగాహన



**కోవూరు జూలై 14 ప్రభాతవార్త** :వ్యవసాయ రంగంలో వస్తున్న నూతన సాంకేతిక పద్దతులపై రైతుల్లో మరింత అవగాహన పెంచేలా వ్యవసాయ శాఖ దృష్టి పెట్టాలని మండల వ్యవసాయ సలహా మండలి అధ్య క్షుడు హరిప్రసాద్‌రెడ్డి అన్నారు. కోవూరులోని శాంతినగర్‌లో ఉన్న రైతుభరోసా కేంద్రంలో శుక్రవారం మం డల వ్యవసాయ సలహా మండలి ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో సివిల్ సప్లయిస్ నుంచి రైతులకు రావాల్సిన బకాయిలు త్వరగా వచ్చేలా అధికారులు చొరవ తీసు కోవాలన్నారు. రైతులు కూడా ఈ క్రాప్ నమోదుకు పూర్తిస్థాయిలో వ్యవసాయ శాఖకు సహకరించాలన్నారు. సహాయ వ్యవసాయ సంచాలకులు సుజాత మాట్లాడుతూ ప్రస్తుతం జులై 1వ తేది నుంచి ఈ క్రాప్ నమోదు కార్యక్రమం జరుగుతుందని , ఇది రైతులకు ఎంతో ఉపయోగకరమన్నారు. దీంతో పాటు ఈకేవైసీ కూడా నమోదు చేసుకోవాలని రైతులకు ఈ సందర్భంగా ఆమె తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ ఉపాధ్యక్షుడు నరసింహులురెడ్డి, మండల వ్యవసాయాధికారి ఇందిరావతి, రైతులు సుధాకర్‌రెడ్డి, సుధీర్‌రెడ్డి, తదితరులు ఉన్నారు.

## చిన్నారుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలి



**కోవూరు జూలై 14 ప్రభాతవార్త:** అంగన్ వాడీ కేంద్రాల్లో విద్యనభ్యసిస్తున్న చిన్నా రుల ఆరోగ్యం పట్ల అంగన్‌వాడీ కార్య కర్త లు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని ఇన మడుగు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యు లు డాక్టర్ రవిబాబు తెలిపారు. కోవూరు లోని 3వ సచివాలయం పరిధిలో శుక్ర వారం ఫ్యామిటీ ఫిజీషి యన్ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గర్భవతులు, బాలింతలు, చిన్నారుల్లో రక్తహీనత లేకుండా దృష్టి పెట్టాలన్నారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమం ఎంతో ఉపయోగ కరమని, దీనిని ప్రజలు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలన్నారు. అదేవిధంగా దీర్ఘకాలిక వ్యాధితో బాధపడుతున్న వారు మందుల విషయంలో నిర్లక్ష్యం వద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు ఉన్నారు.

## త్రిబుల్‌ఐటికి ఎంపికైన విద్యార్థులు



**వింజమూరు, జులై14ప్రభాతవార్త:** వింజమూరు మండలం గుండెమడకల ఉన్నతపాఠశాలలో 10వ తరగతి పూర్తిచేసుకున్న 5మంది విద్యార్థులు త్రిబుల్‌ఐటికి ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రభాకర్‌రెడ్డి తెలిపారు. వారిలో వి.వి.సుజిత్ ఆర్.కె.వాలి, ఎన్.సుధీర్ ఆర్‌కెవాలి, జి.శరత్‌కుమార్ ఆర్‌కెవాలి, ఎస్.విష్ణుప్రియ నూజివీడు, కె.ఎల్.జోషిత నూజివీడు ట్రిబుల్ ఐటి కళాశాలకు ఎంపికయ్యారు. ఎంపికైన విద్యార్థులను ప్రధానోపాధ్యాయులు ప్రభాకర్‌రెడ్డి అభినందించారు. మండల ఎంఇఒ మధుసూధన్‌రెడ్డి ఎంపికైన విద్యార్థులను అభినందించారు.

## విద్యాభివృద్ధికి కాటంరెడ్డి చొరవ అభినందనీయం



**కోవూరు జూలై 14 ప్రభాతవార్త :** కోవూరులోని టీఎన్‌సీ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ చదువు తున్న విద్యార్థులకు డీఎల్‌డీఏ చైర్మన్ కాటంరెడ్డి దినేష్‌రెడ్డి 30 వేలు విలువ చేసే నోటు పుస్తకాలను పంపిణీ చేసే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన తండ్రి కాటంరెడ్డి సుందర రా మిరెడ్డి జ్ఞాపకార్థం పేద విద్యార్థుల చదువు కోసం రానున్న సంవత్సరం నుంచి ఏడాదికి లక్ష రూపాయల వంతుగా అందిస్తానని ఈ సందర్భంగా ఆయన విద్యార్థుల కరతాలధ్వనుల మధ్య ప్రకటించారు. ఈ సంద ర్భంగా ఏఎంసీ చైర్మన్ రాధాకృష్ణారెడ్డి మాట్లాడుతూ సమాజాభివృద్ధిలో చదువే కీలకమని, ప్రతి విద్యార్థి చక్కగా చదువుకుని తల్లిదండ్రుల ఆశయాలకు అనుగుణంగా అభివృద్ధిలోకి రావాలని ఆకాంక్షించారు. దినే ష్‌రెడ్డి ఇటువంటి మంచి కార్యక్రమానికి పూనుకుని విద్యార్థులకు బాసటగా నిలవడం ఇతరులకు స్ఫూర్తి దాయకమన్నారు. అనంతరం విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జలజీవన్ మిషన్ చైర్మన్ భాస్కర్‌రెడ్డి, పడుగుపాడు ఉప సర్పంచ్ అహ్మద్, దామరమడుగు కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాసులు, తదితరులు ఉన్నారు. అనంతరం దినేష్‌రెడ్డిని శాలువాతో ఘనంగా సత్కరించారు.

## బుక్ కీపింగ్‌పై ప్రత్యేక దృష్టి సారించాలి



**కోవూరు జూలై 14 ప్రభాతవార్త :** కోవూరు మండలంలోని అన్ని గ్రామాల్లో పొదుపు గ్రూపులకు సంబంధించి రిజిస్టర్లు, రికార్డుల నిర్వహణ చేపట్టే వీవోఏలు పారదర్శకంగా నిర్వహించాలని వెలుగు ఏపీఎం వెంకటస్వామి అన్నారు. కోవూరులోని సంఘమిత్ర కార్యాలయంలో శుక్రవారం వీవోఏలకు బుక్ కీపింగ్‌పై అవగాహన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రపతి వీవోఏ వారి వారి పరి ధిలో ఉన్న పొదుపు గ్రూపు మహిళలంతా తప్పనిసరిగా అక్షరాస్యులుగా ఉండేలా ప్రత్యేక దృష్టి పెట్టాల న్నారు. క్రమం తప్పకుండా పొదుపు సమావేశాలు ఏర్పాటు చేసి వారి వారి ఆర్థికాభివృద్ధి మరింత బలోపే తం అయ్యేలా తగు చొరవ తీసుకోవాలన్నారు. బ్యాంకుల ద్వారా తీసుకున్న రుణాలను స్వయం ఉపాధి రం గాలపై దృష్టి పెట్టేలా చూడాలన్నారు. అనంతరం వీవోఏ వారీగా ప్రగతిపై సమీక్షించారు. ఈ కార్యక్రమంలో వెలుగు సీసీలు రాజశేఖర్, రాము, వసంత, తదితరులు ఉన్నారు.

## ప్రత్యేక ఓటరు నమోదుపై దృష్టి సారించాలి



**కోవూరు జూలై 14 ప్రభాతవార్త :** కోవూరులోని తహసీల్దార్ కార్యాలయంలో శుక్రవారం మండలంలోని అన్ని గ్రామాలకు సంబంధించిన బూత్ లెవల్ అధికారులతో తహసీల్దార్ ఎం. పద్మజ ప్రత్యేక సమీక్ష నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ నెల 27వ తేది నుంచి స్పెషల్ ఓటరు నమోదు కార్యక్ర మం నెల రోజుల పాటు జరుగుతుందన్నారు. ప్రతి బీఎల్‌వో వారి వారికి కేటాయించిన బూత్ పరిధిలో ఇం టింటి సర్వే నిర్వహించి ఓటరు జాబితాలో మృతిచెందిన వారు, డబల్ ఎంట్రీ ఉన్నవారు వివరాలు గుర్తించి వాటిని తొలగించేలా తగు చర్యలు తీసుకోవాలన్నారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు నిర్వహించే ఈ కార్యక్రమాన్ని పూర్తిస్థాయిలో పారదర్శకంగా బాధ్యతగా నిర్వహించేలా తగు చొరవ తీసుకోవాలన్నారు. ప్రతి బీఎల్‌వో వారికి కేటాయించిన విధులు బాధ్యతలను సక్రమంగా నిర్వహించాలని ఈ సందర్భంగా ఆమె పేర్కొ న్నారు ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ ఇలియాజ్ రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ రమణయ్య,. బూత్ లెవల్ అధికారులు తదితరులు ఉన్నారు.

## రేషన్ కార్డుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలి



**నెల్లూరు జూలై 14, ప్రభాతవార్త-వైద్యం** రేషన్ కార్డుల్లో ఉన్న లోపాలను త్వరితగతిన పరిష్కరించాలని నెల్లూరు పార్లమెంటు టీడీపీ కార్యదర్శి కనపర్తి గంగాధర్, నెల్లూరు మైనార్టీ అధికార ప్రతినిధి షేక్ అస్లాంలు పేర్కొన్నారు. శుక్రవారం నెల్లూరు రూరల్ నియోజకవర్గంలోని 29వ డివిజను మహాత్మాగాంధీ నగర్ సచివాలయంలోరి విఆర్వోకి కనపర్తి గంగాధర్, అస్లంలు టీడీపీ నెల్లూరు పార్లమెంటు అధ్యక్షుడు, రూరల్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ షేక్ అబ్దుల్‌అజీజ్ ఆదేశాల మేరకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ప్రభుత్వంలో ఒక్క రేషన్ కార్డు తీసుకోవాలంటే ఏడాది పడుతుందని, రేషన్ కార్డులు తొలగించడానికి ఒక రోజు సమయం తీసుకుంటే కొత్త రేషన్ కార్డు దరఖాస్తు చేసుకుంటే ఏడాదికి కూడా మంజూరు అవడం లేదని వారు ఆరోపించారు. నాలుగేళ్ళు పనిచేయని ఆన్‌లైన్ బటన్ నేడు పనిచేస్తుందని ఇది కేవలం ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని చేస్తున్న కార్యక్రమన్నారు. జగనన్న సురక్ష పథకం కేవలం వైసీపీ కార్యకర్తలకి తప్ప సామాన్య ప్రజలకు దీనివల్ల ఎలాంట ఉపయోగం లేదన్నారు. ఈ కార్యక్రమంలో 29వ డివిజను అధ్యక్షుడు గుద్దేటి చెంచయ్య, ప్రధాన కార్యదర్శి షేక్ ఖదీర్, పోలూరు సుధాకర్, సయ్యద్ ఖాదర్, పెనుబర్తి శివసాయి, బొడ్డుబోయిన కృష్ణ, శేషు, సయ్యద్‌సల్మాన్, బాల తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటికి మహాశక్తికి తరలిన మహిళలు



**నెల్లూరు జూలై 14, ప్రభాతవార్త-వైద్యం** నెల్లూరు రూరల్ నియోజకవర్గ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డిల ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కార్యాలయం నుండి శుక్రవారం ఇంటింటికి మహాశక్తి కార్యక్ర మానికి నెల్లూరు పార్లమెంటు టీడీపీ మహిళా అధ్యక్షురాలు పనబాక భూలక్ష్మి సారధ్యంలో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇం టింటికి మహాశక్తి కార్యక్రమానికి భారీ ఎత్తున మంగళగిరికి తెలుగుదేశం పార్టీ మహిళా నేతలు, కార్యకర్తలు కార్లలో తరలివెళ్ళారు.

## నేడు పొట్లపూడిలో జగనన్న సురక్ష క్యాంపు సమావేశం

**తోటపల్లి గూడూరు, జూలై 14, ప్రభాతవార్త** మండలంలోని పొట్లపూడి గ్రామంలో శనివారం ఉదయం 9గంటలకు జగనన్న సురక్ష సర్వే క్యాంపు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ హేమలత తెలిపారు. అదే విధంగా వరిగొండ 2 సచివాలయం ద్వారా జగనన్న సురక్ష సర్వే ప్రారంభిస్తున్నట్లు తెలిపారు.

## జగనన్న సురక్ష ద్వారా పలు సర్వీసులు ఉచితం



**సైదాపురం జులై 14 ప్రభాతవార్త** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న సురక్ష సర్వేద్వారా 11 రకాల సర్వీసులను అర్హులైన ప్రజలు ఉచితంగా పొందవచ్చునని ఎంపిడిఒ మీసాల వెంకటేశ్వర్లు తెలి పారు. మండలంలోని సైదాపురం -1, రామసాగరం పంచాయితీ పరిధిలో అధికారులు, గ్రామ సచివాలయ సిబ్బంది వాలింటరీలు నిర్వహిస్తున్న జగనన్న సర్వే కార్యక్రమాని న్ శుక్రవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతు జగనన్న సురక్ష సర్వే ప్రతి ఇంటిని సందర్శించి ప్రజలతో మాట్లాడి వారికి అవసరమైన సేవలను గుర్తించి రిజిష్టర్ చేసుకోవాలని తెలిపారు. ఈ సర్వేద్వారా 11 రకాల సర్వీసులు ప్రజలు ఉచితంగా పొందవచ్చునని అన్నారు. ఈకార్యక్రమంలో పంచాయితీ కార్యదరి న్ ఇంద్రాణి, ఉపసర్పంచ్ బొలిగర్ల శివకుమార్‌యాదవ్, తదతరులున్నారు.

## భారతీయ శాస్త్రవేత్తలకు జేజేలు



**బుచ్చి జులై 14 ప్రభాతవార్త** సతీష్‌దావన్ స్పేస్ సెంటర్ నుండి చంద్రయాన్ 3 ప్రయోగాన్ని విజయవంతం చేసిన భారతీయ శాస్త్రవేత్తలకు శ్రీగోపాలకృష్ణయ్యస్కూల్ విద్యార్దులు, ఉపాధ్యాయులు కరస్పాండెంట్ నేల నూతల శ్రీదర్ ఆద్వర్యంలో జేజేలు తెలిపారు. నెల్లూరు జిల్లా ప్రవేటు పాఠశాలల అపస్మా అద్యక్షులు నేల నూతల శ్రీదర్ ఈ సందర్బంగా మాట్లాడుతు మన శాస్త్రవేత్తలు చంద్రయాన్ 3 శుక్రవారం ప్రయోగించి కక్షలోకి విజయవంతంగా వెళ్లి 42 రోజులలో చంద్రుని యొక్క ధ్రువంలో ఈరాకెట్ దిగుతుందని వారు తెలి పారు. 3 లక్షల 84000 కిలోమీటర్లు దూరం 42 రోజుల్లో చేరుతుందని శాస్త్రవేత్తలు తెలిపారని దీనికి 6 వందల కోట్ల రూపాయాలు ఖర్చుయిందని అన్నారు. భారత అంతరిక్షంలో ఇదో మైలు రాయి అని హర్షం వ్యక్తంచేశారు. విద్యార్దులకు మిఠాయిలు పంచిపెట్టారు. విజయోత్సవ సంబరాలు నిర్వహించారు.

## మహ్మదాపుంలో సంగం కూలీ మృతి

**పొదలకూరు జులై 14 ప్రభాతవార్త** పొదలకూరు మండలం మహ్మదాపురం గ్రామంలో కూలీ పనుల నిమిత్తం వచ్చిన ఓ కూలీ ప్రమాదవశాత్తు మృతి చెందిన సంఘటన శుక్రవారం చోటు చేసుకుంది. గ్రామస్తుల కదనం మేరకు మహ్మదాపురం గ్రామంలో పాత భవనం కూల్చే పనులలో పాల్గొన్న సంగం గ్రామానికి చెందిన కొమ్మరి వెంకటేశ్వర్లు మృతి చెందాడు, కూలీ పనులు చేస్తుండగా భవనంపైన శ్లాబ్ ఒక్కసారిగా కుప్పకూలడంతో మృతి చెందినట్లు స్దానికులు తెలిపారు. అదే సమయంలో మృతి చెందిన కూలీకి తోడుగా వచ్చిన మరో ఆరుగురు కూలీలు అదే సమయంలో బయటకు వెళ్లడంతో ఈ ప్రమాదంలో సురక్షతంగా బయట పడినట్లు గ్రామస్తులు చెబుతున్నారు. ప్రమాదఘటనపై పొదలకూరు పోలీసులు ఎస్ఐ ఖరిముల్లా నేతృత్వంలో దర్యాప్తు చేస్తున్నారు.

## రైతు భరోసా కేంద్రం పరిశీలన



**సైదాపురం జులై 14 ప్రభాతవార్త** మండల పరిధిలోని తుమ్మల తలుపూరు గ్రామంలో ఉన్న రైతు భరోసా కేంద్రాన్ని మండల వ్యవసాయశాఖ అధికారి జిహై మావతి శుక్రవారం పరిశీలించా రు. రైతులకోసం ప్రభుత్వం అందిస్సు పథకా లపై రైతులకు అవగాహన కల్పించి వారికి లబ్ది చేకూరేలా విధులు నిర్వహించాలని తెలిపారు. ఆమె వెంటన వ్యవసాయశాఖ సహాయకులు తదితరులున్నారు.

## ఉపాధ్యాయుల అక్రమ బదిలీలు ఆపాలి



**సైదాపురం జులై 14 ప్రభాతవార్త** రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అక్రమ ఉపాధ్యాయుల బదలీలను వెంటనే ఆపాలని పిటిఎప్ జిల్లా ప్రధానకార్యదర్శి జి.వి రత్నం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సైదాపురంలోని ప్రా థమిక పాఠశాలలో పూలే టీచర్ పేడరేషన్ ఆంధ్రప్రదేశ్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వ హించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతు ఉపాధ్యాయ బదలీలు ప్రభుత్వం వెంటనే ఆపాలని అన్నారు. రాష్ట్ర అద్యక్షులు అన్నం శ్రీనివాసులు, రవి, ప్రసాద్, సతీష్, వేణుగోపాల్‌రావు, తదితరులున్నారు.

## ప్రముఖ న్యాయవాది ముప్వల మృతి తీరని లోటు



**కావలి, జులై 14 ప్రభాతవార్త** కావలిలో జన్మించి ప్రముఖ న్యాయవాదిగా, టిడిపి నేతగా మంచిపేరు తెచ్చుకున్న ముప్వల వెంకట నారాయణ మరణం తీరని లోటు అని కావలి యువపారిశ్రామికవేత్త, కావ్య కృష్ణారెడ్డి ఛారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ దగుమాటి కృష్ణారెడ్డి తెలిపారు. కావలిలోని ముప్వల నివాసానికి ఆయన శుక్రవారం వెళ్లి ముప్వల పార్ధీవ దేహంపై పూలమాల వుంచి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ సందర్బంగా కృష్ణారెడ్డి మాట్లాడారు. కావలి న్యాయవాది నుంచి హైకోర్టు న్యాయవాదిగా ఎదిగి న్యాయ వృత్తిలో ఎంతోమందిని ఆదుకొని పేరు ప్రఖ్యాతలు గడించిన ప్రముఖ న్యాయవాది ముప్వల వెంకట నారాయణ అని తెలిపారు. ఎంతోమంది న్యాయవాదుల్ని తీర్చిదిద్దారన్నారు. న్యాయవృత్తిలో, రాజకీయ వ్యవస్థలో నమ్మిన సిద్దాంతాల కోసం చివరి వరకు పాటుపడిన మంచి న్యాయవాది, రాజకీయవేత్త అని ఆయన కొనియాడారు. ముప్వల పవిత్ర ఆత్మకు శాంతిచేకూరాలని ఆయన కోరారు.

## త్రిపుల్ ఐటికి ఇద్దరు విద్యార్దులు ఎంపిక

**వరికుంటపాడు, జులై14, ప్రభాతవార్త:** మండలంలోని తిమ్మారెడ్డిపల్లి ఉన్నతపాఠశాలనుంచి త్రిబులైటికి ఇద్దరు విద్యార్దినులు ఎంపికైనట్లు ప్రధానోపాద్యాయుడు పి మాలకొండయ్య తెలిపారు. ఈఏడాది పదవతరగతి పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధించిన ఎస్.కె షాదియ, ఎస్.కె ఫిరదోష్ ప్రతిభ చూపిన విద్యార్దినులు న్యూజివీడు త్రిబులైటికి ఎంపికయ్యారు. వారిని పాఠశాలలో ఉపాద్యాయులు అభినందించారు. ఈకార్యక్రమంలో ఉపాద్యాయులు వెంకటసుబ్బయ్య, డి వెంకటేశ్వరరావు. వెంకటేశ్వర్లు, ఎస్.కె రసూల్, ఎస్.డి షాజహాన్, డి.శ్రవంతి, ఎల్.వి నారాయణ, రమణయ్య, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

## ట్రిబుల్ ఐటీకి నలుగురు విద్యార్థినులు ఎంపిక



**కోవూరు జూలై 14 ప్రభాతవార్త :** కోవూరులోని పచ్చిపాల రా మ నాథమ్మ జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలకు సంబంధించి ఇటీవల 10వ తరగతి ఉత్తీర్ణులైన నలుగురు విద్యార్థినులు త్రి బుల్ ఐటీ కోర్సుకు ఎంపిక య్యారని పాఠశాల ప్రధానో పాధ్యా యులు నరసింహమూర్తి తెలిపారు. ఎంపికైన విద్యార్థులు ఎస్కే మొబీనా సుల్తానా, జు. అమూల్య, ఎం. భార్గవి, ఇ. ప్రైజీలను ప్రత్యేకంగా అభినందిస్తున్నామన్నారు. తమ ఉపాధ్యాయులు చేపట్టిన కృషి విద్యార్థుల పట్టుదల కారణంగా తమ పాఠశాల విద్యార్థినులు ట్రిబుల్ ఐటీకి ఎంపికయ్యారని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.

## ప్రముఖ సీనియర్ న్యాయవాది, టిడిపి నేత ముప్వల వెంకట నారాయణ అస్తమయం



**కావలి, జులై 14 ప్రభాతవార్త** కావలి వాసి ప్రముఖ సీనియర్ హైకోర్టు న్యాయవాది, టిడిపి సీనియర్ నేత ముప్వల వెంకట నారాయణ మృతి చెం దారు. కావలి పట్టణ దేవి థియేటర్ రోడ్డులోని ముప్వల నివాసంలో ప్రజల సందర్శనార్థం ముప్వల భౌతికాయాన్ని వుంచారు. ఉమ్మిడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో న్యాయ వాదిగా, టిడిపి నేతగా ముప్వల ఎంతో పేరుప్రఖ్యాతలు గడించారు. చిన్న నాటి నుంచి ఎన్టీ రామారావు అంటే ఆయనకు ఎంతో ఇష్టం. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి ముప్వల పార్టీలో కొనసాగుతు న్నారు. ఎన్టీఆర్ ఆశయాల బాటలో పయనిస్తూ కావలికి చెందిన మాజీ ఎమ్మెల్యే సీనియర్ టిడిపి నేత సుబ్బుల నాయు డుతో కలిసి రాజకీయాలు నడిపేవారు. ప్లీడర్ గుమస్తాగా ముప్వల వెంకట నారాయణ కావలి లోని సీనియర్ న్యాయవాదులు సింగంపల్లి రామమూర్తి, వై.జానకిరామయ్యల దగ్గర పనిచే శారు. నెల్లూరులోని పంచాయతీరాజ్ శాఖలో నాన్ టెక్నికల్ వర్క్ ఇన్స్పెక్టర్‌గా పనిచేస్తూ బిఎల్ పూర్తి చేశారు. అక్కడి నుంచి కావలికి వచ్చి సింగంపల్లి రామమూర్తి దగ్గర న్యాయవాదిగా ప్రాక్టీస్ ప్రారంభించారు. ఆ తర్వాత ఆయనే సొంత ప్రాక్టీస్ పెట్టి న్యాయవాది వృత్తిలో ఊహించనీ రీతిలో అంచలంచెలుగా ఎదిగారు. న్యాయవాదిగా ముప్వల వెంకట నారాయణ పెద్ద పేరు గడించారు. జిల్లా కన్స్యూమర్ ఫోరం మెంబర్‌గా ఆయన పనిచే శారు కూడా. 1985 బైఎలక్షన్స్‌లో కావలి నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేశారు. ఆనాటి కలికి యానాదిరెడ్డి చేతిలో ముప్వల పరాజయం పాలయ్యారు. అయినా ఆయన మొక్కవోని ధైర్యంతో తెలు గుదేశం పార్టీ అభివృద్ధికి, క్యాడర్ అభ్యున్నతికి పాటుపడ్డారు. నీతి నిజాయితీలతో రాజకీయాలు నడిపిన రాజకీయ నేతగా ప్రత్యేకతను చాటిచెప్పారు. ఆయన కావలి నుంచి హైదరాబాద్‌కు మకాం మార్చారు. హైకోర్టులో ప్రాక్టీస్ చేస్తూ మంచిపేరు తెచ్చుకున్నారు. ఆయన సతీమణి సత్యవణి కూడా న్యాయవాదే. ము ప్వలకు ఇద్దరు అమ్మాయిలు, ఇద్దరు అబ్బాయిలు. రవి అనే కుమారుడు ఆయన బాటలో పయనిస్తూ హైకోర్టు న్యాయవాదిగా మంచిపేరు వుంది. కావలి ప్రాంతంతో చివరి వరకు ఆయన అభినాబావ సంబంధా ల్ని కొనసాగిస్తూనే వున్నారు. ఎంతో మంది న్యాయవాదుల్ని తీర్చిదిద్దిన ఘనత ముప్వలకే దక్కింది. ఆయన దగ్గర పనిచేసిన ఎంతోమంది న్యాయవాదులు నేడు ఉన్నత శిఖరాలలో వున్నారు. గత కొంతకాలంగా ఆయన అనారోగ్యానికి గురయ్యారు. ఒంగోలులోని కూతురు, అల్లుడు వైద్యశాలలో చికిత్స పొందుతూ మృతిచెందారు. శుక్రవారం కావలిలోని ఆయన నివాసానికి ముప్వల భౌతికకాయాన్ని తీసుకొచ్చారు. శనివారం ఉదయం అంత్యక్రియలు జరుగుతాయని ముప్వల కుమారుడు, న్యాయవాది రవి తెలిపారు.

## కనుపూరు చెరువులో రూ.500కోట్ల కుంభకోణం



నెల్లూరు జూలై 14, ప్రభాతవార్త-వైద్యం వీరన్న కనుపూరు చెరువులో మట్టి తవ్వకాల్లో దాదాపు రూ.500 కోట్లు కుంభకోణం జరిగిందని, ఆ ధనం వ్యవసాయశాఖామంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి, ఇరిగేషన్ శాఖాధికారుల జేబుల్లోకి చేరిందని రాష్ట్ర తెలుగు రైతు విభాగం ప్రధాన కార్యదర్శి రాధాకృష్ణనాయుడు ఆరోపించారు. శుక్రవారం నగరంలోని తెలుగుదేశం పార్టీ జిల్లా కేంద్ర కార్యాలయంలో విలేఖరుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా రాధాకృష్ణనాయుడు మాట్లాడుతూ మట్టి తవ్వకాల్లో జీవో నంబరు ప్రకారం 2026 పేరిట కేవలం ఒక్క రూపాయికే లీజుకు ఇచ్చి సుమారు లక్ష క్యూబిక్ మీటర్లు మట్టి, గ్రావెల్‌లను అక్రమంగా తరలించారని పేర్కొన్నారు. దీనిపై మాజీమంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి కనుపూరు ఆయకట్టుదారులతో కలిసి జాయింట్ కలెక్టర్‌కు ఫిర్యాదు చేసినా, ఆనాడు జాయింట్ కలెక్టర్ చర్యలు తీసుకుంటామని చెప్పి ఎలాంటి చర్యలు చేపట్టకపోగా తిరిగి ఇరిగేషన్ అధికారుల ద్వారా రీజెండర్ ఇవ్వడం దారుణమన్నారు. రీజెండర్‌తో లక్ష 75వేల క్యూబిక్ మీటర్లు ఇచ్చినట్లు తెలిపారని, అయితే ఆ రీజెండర్ కమర్షియల్‌కి ఇచ్చాడా, రైతులకి ఇచ్చాడా అనేది మాత్రం ఎక్కడా చెప్పలేదన్నారు. రీజెండర్ ప్రకారం క్యూబిక్ మీటరుకు రూ.231 చొప్పున లెక్కేస్తే దాదాపు రూ.40కోట్లు ప్రభుత్వానికి కట్టాలని అదేవిధంగా పదిలక్షల క్యూబిక్ మీటర్లకు రూ.231కోట్లు కట్టాలన్నారు. దీనిపై తక్షణమే సీబిఐ విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. బ్యాంకులో కోటి రూపాయలు కుంభకోణం జరిగితే సీబిఐ దర్యాప్తు చేసే ప్రభుత్వం, ఇన్ని కోట్లు దోపిడీ జరిగితే పట్టించుకోకపోవడం ఆశ్చర్యకరంగా ఉందన్నారు. కనుపూరు చెరువు కింద 40శాతం రెండో పంటకు నీరు ఇచ్చామని అబద్ధాలు చెపుతున్నారని ఆయన మండిపడ్డారు. దీనిపై సమగ్ర విచారణ చేస్తే మంత్రి, ఇరిగేషన్ అధికారులను కఠిన శిక్షించాలన్నారు. ఈ సమావేశంలో నాయకులు ఎన్ ప్రభాకర్‌రెడ్డి, బి రామారావు, పెంచలభాస్కర్‌రెడ్డి, ఆర్ కిరణ్, ఎం శ్రీనివాసులునాయుడు, ఎం కోదండరామనాయుడు, మణినాయుడు, ఎస్ సురేష్‌రెడ్డి, మునిరెడ్డి, గున్నయ్య, ఎం రమణారెడ్డి, రాజేంద్ర, సిహెచ్ నాగార్జునరెడ్డిలు పాల్గొన్నారు.

## రైలు ఢీకొని వ్యక్తి మృతి

**నెల్లూరు క్రైమ్, జూలై 14,ప్రభాతవార్త** రైలు ఢీకొని వ్యక్తి మృతి చెందిన సంఘటన నగరంలోని వేదాయపాలెం, వెంకటాచలంపల్లి రైల్వే స్టేషన్ల మధ్య శుక్రవారం తెల్లవారుజామున 4గంటల సమయంలో చోటుచేసుకుంది. రైలు ఢీకొని వ్యక్తి మృతిచెందాడన్న సమాచారంతో సంఘటనా స్థలానికి పోలీసులు చేరుకుని మృతదేహాన్ని పరిశీలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు రైల్వే పోలీసు సబ్‌ఇన్‌స్పెక్టర్ హరిచందన్ తెలిపారు. మృతిచెందిన వ్యక్తి 35 సంవత్సరాలు ఉంటాయని, ఇతను ఆత్మహత్య చేసుకునే నేపథ్యంలో కావాలని రైలు కిందపడి మృతి చెందాడ లేదా ప్రమాదవశాత్తు రైలు ఢీకొనడంతో మృతి చెందాడా అనే కోణంలో కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. మృతదేహాన్ని శవపంచనామ కోసం ప్రభుత్వానికి తరలించినట్లు తెలిపారు. మృతుడు గోదుమరంగ ప్యాంట్ ధరించి కుడి చేతిపై అమ్మ అనే పచ్చబొట్టు, ఎడమ చేతిపై ఎల్ జ్యోతి అనే పేరును పచ్చబొట్టు ఉన్నట్లుగా తెలిపారు. ఈ వివరాలు ఎవరికైనా తెలిస్తే నెల్లూరు రైల్వే పోలీసు వారిని సంప్రదించాలని విజ్ఞప్తి చేశారు.

## ఆనం నివాసంలో ఆత్మకూరు ప్రధాన నేతల సమావేశం



**నెల్లూరు జూలై 14, ప్రభాతవార్త-వైద్యం** నెల్లూరు నగరంలోని సంతపేటలో ఉన్న ఎమ్మెల్యే, మాజీమంత్రి ఆనం రామనారాయణరెడ్డి నివాసంలో శుక్రవారం ఆత్మకూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ప్రధాన నాయకులతో ఆనం రామనారాయణరెడ్డి సమావేశమయ్యారు. ఈ సమావేశంలో ఆత్మకూరు నియోజకవర్గ రాజకీయాలపై పూర్తిస్థాయిలో చర్చించినట్లు సమాచారం. ఈ సమావేశంలో నాయకులు టీడీపీ ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వర్లురెడ్డి, ఆత్మకూరు పరిశీలకులు బుల్లెట్ రమణ, ఆత్మకూరు మండలస్థాయి నాయకులు పాల్గొన్నారు.




## వాహనాల తనిఖీ



**నెల్లూరు క్రైమ్, జూలై 14,ప్రభాతవార్త** జిల్లా ఎస్పీ డాక్టర్ తిరుమలేశ్వరరెడ్డి ఆదేశాల మేరకు నగర డీఎస్పీ శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో దర్గామిట్ట పోలీసు స్టేషన్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ సీతా రామయ్య నేతృత్వంలో సబ్ ఇన్‌స్పెక్టర్ బాజీరావు, స్థానిక కరెంట్ ఆఫీసు సెంటర్లో శుక్రవారం ద్విచక్ర వాహనాల తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా గతంలో ద్విచక్ర వాహనాలకు చలాన్లు విధించినా కూడా అవి నేటికి చెల్లించకుండా తిరుగుతున్న వారికి కౌన్సిలింగ్ ఇచ్చి ఇక మీదట నిర్లక్ష్యంగా వాహనాలు నడపకూడదని కౌన్సిలింగ్ ఇచ్చారు. వాహనం నడిపే సమయంలో వాహనానికి సంబంధించిన అన్ని పత్రాలను దగ్గర ఉంచుకోవాలని, హెల్మెట్ ధరించాలని చెప్పారు. మైనర్ పిల్లలు వాహనాలు నడపటం చట్టరీత్యా నేరమని, అలా నడిపినచో ఆ వాహన యజమానిని కూడా నేరస్తుడిగా పరిగణించబడతాడని అన్నారు. ఈ తనిఖీలో దర్గా మిట్ట పోలీసు సిబ్బంది తదితరులు ఉన్నారు.

## యువగళానికి తెలుగుదేశం శ్రేణులు తరలిరావాలి



**కందుకూరు, జూలై14, ప్రభాతవార్త** 15,16తేదీల్లో కందుకూరు నియోజకవర్గంలో యువగళం పాదయాత్రకు వస్తున్న యువనేత నారా లోకేష్ కార్యక్రమానికి తెలుగుదేశం శ్రేణులు తరలిరావాలని నెల్లూరుపార్లమెంట్ ఉపాధ్యక్షులు ఇంటూరి రాజేష్ విజ్ఞప్తి చేశారు. ఇందులో భాగంగా ఆయన గత రెండురోజులుగా నియోజకవర్గంలో జనసమీకరణ కోసం తిరుగుతున్నారు. శుక్రవారం ప్రకాశం జిల్లా తెలుగుదేశం పార్టీ నేతలను ఆయన కలిసి కొన్ని విషయాలపై చర్చించారు. అనంతరం లోకేష్ పాదయాత్ర వివరాలను పాత్రికేయులకు వెల్లడించారు. కొండాపురం దగ్గర నుండి మొదలైయ్యే లోకేష్‌పాదయాత్రలో నియోజకవర్గ తెలుగుదేశం శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొనాలని అందుకు తగిన ఏర్పాట్లు చేసినట్లు రాజేష్ వివరించారు. 16వ తేదీన మండలకేంద్రమైన వలేటివారిపాలెంలో జరిగే బహిరంగసభకు టిడిపి శ్రేణులు తరలిరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.




## లోకేష్ యువగళం పాదయాత్ర ప్రాంతాన్ని పరిశీలించిన టిడిపి నేతలు




**కందుకూరు, జూలై14, ప్రభాతవార్త** నియోజకవర్గంలో టిడిపి జాతీయ ప్రధా న కార్యదర్శి నారా లోకేష్ యువగళం పాదయాత్ర నేటి నుంచి జరగను న్న ది. ఈ మేరకు టిడిపి ఇన్‌చార్జి ఇంటూరి నాగేశ్వరరావు ఏర్పాట్లను పరిశీలిం చారు. ప్రకాశం జిల్లా నేతలు శుక్రవారం ఇంటూరి నాగేశ్వరరావుతో కలిసి లింగసముద్రం మండలంలో పలు ప్రాంతాలను పరిశీలించారు. ఈ సందర్భం గా నాగేశ్వరరావు మాట్లాడుతూ లోకేష్ పాదయాత్ర విజయవంతం చేయా లని ప్రజానీకానికి విజ్ఞప్తి చేశారు. పగడ్బందీ ఏర్పాట్లు చేసినట్లు ఆయన వివి రించారు. శనివారం సాయంత్రం 6గంటలకు రాళ్లపాడు ప్రాజెక్టు వద్దకు లోకే ష్ వస్తారని ఆయనకు ఘన స్వాగతం పలకనున్నట్లు వెల్లడించారు . కొ త్తపేట నుంచి రాళ్లపాడు ప్రాజెక్టు మీదుగా తాతా హోటల్, వాకుమళ్లవారి పాలెం, మండలకేంద్రమైన లింగసముద్రంకు లోకేష్ పాద యాత్ర కొనసాగుతుందన్నారు. అక్కడ బలిజపాలెం, ఎస్సీ కాలనీ, తిరుమలశెట్టి కోటయ్య సమాది వద్ద లోకేష్ స్థానికులతో మా ట్లాడతారని అనంతరం సబ్‌స్టేషన్ వద్ద విడిదికేంద్రానికి చేరుకుంటున్నట్లు చెప్పారు. అక్కడినుండి తదుపరి 16వ తేదీన సాయంత్రం మండలకేంద్రమైన వలేటివారిపాలెంలో బహిరంగ సభ ఏర్పాటు చేసినట్లు నాగేశ్వరరావు తెలిపారు. ఈ సందర్భంగా ప్రకాశంజిల్లా అద్దంకిశాసనసభ్యులు గొట్టిపాటి రవికుమార్, మాజీ శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్‌రావు, కనిగిరి మాజీ శాసనసభ్యులు ఉగ్ర నర సింహారెడ్డి, టిడిపి నేతలు గూడూరు ఎరక్షన్‌బాబుతో పాటు మాజీ శాసనసభ్యులు దివి శివరాం తదితరులు రాళ్లపాడు పరిసర ప్రాంతాన్ని సందర్శించారు.




## కంటి వైద్యశిబిరాన్ని సద్వినియోగం చేసుకోండి



**ఆత్మకూరు, జులై14ప్రభాతవార్త:** ఆత్మకూరు నియోజకవర్గ పరిధిలోని అనుమసముద్రం ఆర్‌బికె ఆవరణలో జరిగే శంకర్‌నేత్రాలయ కంటి వైద్యశాల ఉచిత శిబిరాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆ శిబిర నిర్వాహకులు , ప్రముఖ సైకియాట్రిస్ట్ డాక్టర్ గోసల రాఘవరెడ్డి కోరారు. ఆత్మకూరు పట్టణంలోని రవితేజ కళ్యాణమండలంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మా ట్లాడారు. తమ ప్రాంతానికి సేవ చేయాలనే ఉద్దేశంతో ఏఎస్‌పేట ప్రాంతంలో ఈ మెగా కంటివైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశామన్నారు. ఏఎస్‌పేట మండలంతోపాటు నియోజకవర్గ పరిధిలోని 5మండలాలు, వింజమూరు మండల వాసులు కూడా ఈ శిబిరంలో పాల్గొని వైద్యసేవలను పొందవచ్చన్నారు. 16వ తేదీ ఆదివారం ప్రారంభమై 23వ తేదీ వరకు ఈ శిబిరం జరుగుతుందన్నారు. కంటిఆపరేషన్‌కు గుర్తించిన వారికి 20నుండి24వ తేదీ వరకు ఆపరేషన్‌లు జరుగుతాయన్నారు. ఆపరేషన్లు అవసరమయ్యే వారికి , కంటి శిబిరం వైద్యపరిక్షలు నిర్వహించిన వారికి ఉచిత భోజనాలు, ఉచిత మందులు అందజేస్తామన్నారు. ఈకార్యక్రమాన్ని తమ సతీమణి డాకర్ గీతాంజలి, తమ సోదరుడు , ఏఎస్‌పేట మండలం కొండమీదకొండూరు సర్పంచ్ గోసల శ్రీనివాసులురెడ్డి, ఏఎస్‌పేట మండల జెసిఎస్ కన్వీనర్ పులిమి రమేష్‌రెడ్డిల సహకారంతో ఈ శిబిరం నిర్వహిస్తున్నా మన్నారు.

## రొట్టెల పండుగ ఏర్పాట్లు ప్రతిష్ఠాత్మకంగా చేయాలి



**నెల్లూరు కార్పొరేషన్, జూలై 14,ప్రభాతవార్త** బారా షహీద్ దర్గా రొట్టెల పండుగను ఈనెల 29వ తేదీ నుండి నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు కమీషనర్ వికాస్ మర్మత్ తెలిపారు. రొట్టెల పండుగ ప్రారంభాన్ని పురస్కరించుకుని బారా షహీద్ దర్గాలో సమీక్షా సమావేశాన్ని శుక్రవారం నిర్వహించారు. సమావేశంలో పాల్గొన్న కమీషనర్ మాట్లాడుతూ రానున్న భక్తులను దృష్టిలో ఉంచుకుని నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో దర్గా ప్రాంగణంలో అన్ని వసతులు కల్పిస్తున్నామని తెలిపారు. షామియానాలు, కమాండ్ కంట్రోల్ విభాగం, వీఐపీ రిసెప్షన్, సీసీ కెమెరాలు, విద్యుత్ లైటింగ్, పారిశుధ్యం, స్త్రీలకు మరుగుదొడ్లు, పార్కింగ్, మహిళలకు రక్షణ బారికేడ్ల నిర్మాణం, పోలీసుల పర్యవేక్షణ, స్వర్ణాల చెరువు తీరం వెంబడి భద్రతా చర్యలు వంటి వివిధ అంశాలకు ప్రాధాన్యత కల్పిస్తున్నామని తెలిపారు. పనులకు సం బంధించిన టెండరు ప్రక్రియను ఈ రోజు పూర్తి చేసి, రేపటి నుం చి పనులను ప్రారంభించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. అన్ని ప్రభుత్వ విభాగాలను సమన్వయం చేసుకుని రొట్టెల పండు గను ఘనంగా నిర్వహించేలా ప్రణాళికలు సిద్దం చేస్తున్నామని వెల్లడించారు. పండుగకు విచ్చేసిన భక్తులంతా క్రమశిక్షణగా రొట్టెలు మార్చుకునేలా, దర్గాలో మొక్కులు చెల్లించుకునేలా పటి ష్ట ఏర్పాట్లను పూర్తి చేస్తామని కమీషనర్ తెలిపారు. నెల్లూరు పార్లమెంట్ సభ్యులు ఆదాల ప్రభాకర్‌రెడ్డి, నెల్లూరు జిల్లా రెవె న్యూ అధికారి వెంకటనారాయణమ్మ, నెల్లూరు ఆర్డీఓ మలోలా, నెల్లూరు విజయ డెయిరి చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి, నెల్లూరు నగర, రూరల్ ట్రాఫిక్ డీఎస్పీలు, జిల్లా మైనార్టీస్ కార్పొరేషన్ అధికారులు, రాష్ట్ర వైసీపీ నాయకులు, నగర పాలక సంస్థ వివిధ డివిజన్ల ప్రజాప్రతినిధులు, వివిధ ప్రభుత్వ విభాగాల అధికారు లు, కార్పొరేషన్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.